వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 23, ఫిబ్రవరి 2025 16 పేజీలు




# దుక్కిటెద్దుపై పులి పంజా?

### ఆందోళనలో అటవీ గ్రామాల రైతులు..

కాటారం(కాళేశ్వరం), ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్, కాటారం మండలాల్లో పులి సంచారం కలకలం సృష్టిస్తోంది. గత పన్నెండు రోజులుగా కాటారం, మహాదేవపూర్ మండలాల పరిధిలోని అటవీ ప్రాంతంలో పులి సంచారం అటు అటవీ శాఖ అధికారులను, ఇటు స్థానిక ప్రజలను కలవరానికి గురి చేస్తుంది.

16లో..

# వరంగల్ నగరానికి ఏమైంది?




## ఓ వైపు వరుస హత్యలు, మరోవైపు దొంగతనాలు

ఇటీవలి కాలంలో నడి వీధుల్లో పెరిగిపోతున్న హత్యలు, ప్రయాణ ప్రాంగణాల్లో దొంగతనాలు

గుట్టుగా డ్రగ్స్, గంజాయి అమ్మకాలు... మరోవైపు భారీగా డ్రగ్స్, గంజాయి స్వాధీనం

భార్యాభర్తలే దొంగతనాలు, గంజాయి అమ్మకాలకు పాల్పడుతున్న వైనం

పెట్రోలింగ్ పై దృష్టిసారించని పోలీసు బాసులు

శాంతిభద్రతల పరిరక్షణలో ఇంటలిజెన్స్ వైఫల్యం

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త : గ్రేటర్ వరంగల్ నగరంలో ఓవైపు ఇటీవల జరుగుతున్న వరుస హత్యలు, దొంగతనాలు మరోవైపు జోరుగా డ్రగ్స్ గంజాయి అమ్మకాలు అదే స్థాయిలో పోలీసులు భారీగా డ్రగ్స్ గంజాయి స్వాధీనం చేసుకుంటున్న సంఘటనలు, రోజురోజుకు పెరిగిపోతున్న వరుస ఘటనలతో వరంగల్ నగర ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రాష్ట్రంలో వరంగల్ పోలీసులు అంటే దొంగలకు,రౌడీ షీటర్లకు, శాంతి భద్రతలకు భంగం కలిగించే వారికి భయం కలిగేది.. వరంగల్ లో పనిచేసిన ఎస్పీలకు పోలీస్ కమిషనర్లకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు ఉండేది.. గత ప్రభుత్వ హయాంలో ఒక సంఘటనలో ముగ్గురు విద్యార్థులు చేసిన నేరానికి అప్పటి ఎస్పీ చేసిన ఎన్కౌంటర్ కు వరంగల్ పోలీసులు అంటేనే రాష్ట్రస్థాయిలో చర్చనీయాంశమైంది..

2 లో..



# ప్రశ్నించే గొంతుకు ప్రాధాన్యత ఇవ్వండి



2లో..

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పోయింది..

పి.ఆర్.సి లేదు...

సి.పి.సి రద్దు చేయలేదు..

317జీ ఓ ప్రకారం న్యాయం జరగలేదు...

హన్మకొండ బ్యూరో,(ప్రభాత వార్త) : రాష్ట్రంలో జరిగే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీ అభ్యర్థి సరోత్తం రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేవంత్ సర్కారు పనితీరుపై డికె.అరుణ సెటైర్లు వేశారు.




# వరంగల్ నగరానికి ఏమైంది ?

మొదటిపేజీ తరువాయి

కానీ గత సంవత్సర కాలంగా వరంగల్ నగరంలో క్రైమ్ రేట్ బాగా పెరిగిపోతుంది.. గత కొన్ని రోజులుగా జరుగుతున్న వరుస హత్యలు నగర ప్రజలను భయభ్రాంతులను గురిచేస్తుంది.. ప్రధానంగా ఇటీవల కాలంలో జరిగిన మూడు హత్యలు నగరం నడి వీధిలో జరగడం గమనార్హం...

మొదటి హత్య హన్మకొండకు చెందిన ఒక బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగిని వరంగల్ రంగ శాయంపేట రోడ్డుపై కారులోనే హత్య చేసి హంతకులు మృతదేహాన్ని కారులోనే వదిలి వెళ్లారు రెండవ హత్య వరంగల్ లేబర్ కాలనీలోని ఒక బిరియాని హోటల్లో చిన్న వివాదంతో అందరూ చూస్తుండగానే మిట్ట మధ్యాహ్నం ఒక స్నేహితున్ని మరో స్నేహితుడు హత్య చేసిన ఘటన మరోసారినగరంలో కలకలం రేపింది.. మూడవ హత్య గత నెల జనవరి 22న సుబేదారి పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ఉన్న అత్యంత రద్దీగా ఉండే హనుమకొండ డీమార్ట్ ఎదురుగా ప్రధాన రోడ్డుపై ఉదయం 11 గంటలకు అందరూ చూస్తుండగానే ఒక ఆటో డ్రైవర్ ను మరో ఆటో డ్రైవర్ కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశాడు. ఆ ఘటన మరొక ముందే మొన్న బుధవారం మధ్యాహ్నం హంటర్ రోడ్డు వరంగల్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా ఆటోలో మరో మృతదేహం కనిపించడంతో అది హత్య ఆత్మహత్య అనే కోణంలో పోలీసు దర్యాప్తు చేస్తున్నారు.

### తరచూ భారీ మొత్తంలో గంజాయి స్వాధీనం... దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాల అరెస్టులు..

గ్రేటర్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల కాలంలో తరచూ భారీ మొత్తంలో గంజాయి,డ్రగ్స్, స్వాధీనం చేసుకుంటున్నారు... అదే రీతిలో నగరంలోని హనుమకొండ బస్టాండ్ లో ప్రయాణికులపై తరచూ దొంగతనాలు చేస్తున్న దొంగల ముఠాలను పోలీసులు పట్టుకుంటున్నారు... ఇటీవల ఎక్కువగా భార్యాభర్తలు దొంగతనాలకు పాల్పడుతున్న వారిని అరెస్టు చేసే ఘటనలు జరుగుతూనే ఉన్నాయి.. వేరే రాష్ట్రానికి చెందిన యువ జంటను పోలీసులు పట్టుకోవడం గమనార్హం...

### రిఫ్రెష్మెంట్ అడ్డాల ముసుగులో గంజాయి దందా

ఇటీవల కాలంలో నగరంలో రిఫ్రెష్మెంట్ అడ్డాలు ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వెలుస్తున్నాయి.. బయట మాత్రం ఇందులో కేవలం సిగరెట్ తాగేవారు.. మరియు స్నాక్స్ కోసం మాత్రమే ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు చెప్తున్నారు.. కానీ కేవలం సిగరెట్టు మరియు స్నాక్స్ కోసం లక్షల ఖర్చు పెట్టి భారీ ఎత్తులో ఎందుకు పెడుతున్నారు అనే కోణంలో నిఘా వర్గాలు ఆలోచించక పోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది...

### ఓ వైపు ఇంటలిజెన్స్ వైఫల్యం మరో వైపు పెట్రోలింగ్ పై నిర్లక్ష్యం..

వరంగల్ నగరంలో ఇటీవల కాలంలో క్రైమ్ రేట్ బాగా పెరిగిపోతుంది.. ఈ ఏడాది అధికారికంగా ఫిబ్రవరి 22 వరకు02 హత్యలు,06 హత్యా యత్నాలు,07 దాడులు,సాదారణ గొడవలు 143,అత్యాచారాలు 08 జరిగాయి.. ప్రధానంగా క్రైమ్ రేట్ బాగా పెరగడానికి శాంతి భద్రతల పరిరక్షణలో ఇంటలిజెన్స్ వైఫల్యం స్పష్టంగా కనబడుతుంది.. దీంతోపాటు రాత్రిపూట పెట్రోలింగ్ పై పోలీసు అధికారులు దృష్టి సారించాలని నగర ప్రజలు కోరుకుంటున్నారు...

# దుక్కిటెద్దుపై పులి పంజా?



మొదటిపేజీ తరువాయి



కాటారం మండలంలోని నస్తూర్ పల్లి అటవీ ప్రాంతంలో మొదటగా కనిపించిన పులి ఆ తర్వాత వీరాపూర్ నుండీ కన్నెపెల్లి అక్కడి నుండి అన్నారం, పల్గుల అటవీ ప్రాంతాల్లో సంచరిస్తు తన ఉనికిని చాటుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మహదేవపూర్ మండలంలోని పల్గుల గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఓ దుక్కిటెద్దుపై పులి దాడి చేసినట్లుగా ఫోటోలు వైరల్ అవుతున్నాయి. పల్గుల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కి చెందిన దుక్కిటెద్దు గత వారం రోజుల నుండీ అదృశ్యమవ్వగా అడవిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో అటవీ ప్రాంతంలో ఆ దుక్కిటెద్దు మృత్యువాత పడడం, పులి దాడిలోనే మరణించినట్లుగా ఆనవాళ్లు ఉండడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా కానీ అటవీ శాఖ అధికారులు ధ్రువీకరిస్తే తప్ప ఇందుకు సంబందించిన పూర్తి సమాచారం తేటతేల్లం కానుంది.

# ప్రశ్నించే గొంతుకు ప్రాధాన్యత ఇవ్వండి..

మొదటిపేజీ తరువాయి

నారాయణపేటలో నిన్నటీ సిఎం వ్యాఖ్యలకు హన్మకొండలో డికె.అరుణ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రేవంత్ పాలనకు.. మోడీ పాలనకు నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉన్నది అని అన్నారు .మీపై .. మీ పాలనపై నమ్మకం ఉంటే ... నా చాలెంజ్ ను స్వీకరించు అంటూ సవాల్ విసిరారు. మీరు కాదు.. పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకురా అని పిలుపు ఇచ్చారు. ప్రజల్లో మీ మీద మీ పాలన మీద ఎంత నమ్మకం, విశ్వాసం ఉందో తెలుసుకో అన్నారు. 2047 కల్లా.. భారత్ ను ఆర్థికంగా తొలి స్థానంలో నిలిపేందుకు మోడీ కృషి చేస్తున్నాడు అని అన్నారు. మోడీ పాలనపై విశ్వాసంతోనే మూడోసారి ప్రజలు ఆయనను ప్రధానిగా గెలిపించారు అన్నారు. అలాంటి మహా నాయకుడు మోడీ పాలన చూసి మీరు నేర్చుకోవాలి హితువు పలికారు. ఒకప్పుడు విస్స ఇవ్వము అన్న అమెరికా లాంటి దేశ అధ్యక్షుడే ఎంత మర్యాదలు ఇస్తున్నారో తెలియదా అని అన్నారు. అలాంటి విజనరీ లీడర్ ను చూసి నేర్చుకుంటే..కొంతైనా బాగుపడతారు అని అన్నారు. లెజెండరీ లీడర్ మోడీ గారికి గానీ, మాకు గానీ సవాల్ విసిరే స్థాయి రేవంత్ రెడ్డికి లేదు అన్నారు. రాష్ట్రంలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి ఈ మూడు స్థానాల్లోనూ బీజేపీ అభ్యర్థులు గెలుస్తారన్న నమ్మకం ఉన్నది అని అన్నారు. ముఖ్యంగా వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి సరోతం రెడ్డి గెలుపు ఖాయం అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయింది అందుకే కనీసం అభ్యర్థులకు కూడా పోటీలో పెట్టలేదుఅన్నారు. ఇక్కడే కాదు దేశ వ్యాప్తంగా ఇక్కడ కాంగ్రెస్ పాలనను ప్రజలకు అనుకూలంగా లేరు అని అన్నారు హర్యానా , మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మొన్నటి ఢిల్లీలోని భంగపాటు తప్పలేదు. ముఖ్యంగా తెలంగాణలో ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలు పరిష్కారం కావాలంటే..బీజేపీ అభ్యర్థి సరొత్తం రెడ్డిని గెలిపించాలి అని టీచర్లు , మేధావులు మీ మొదటి ప్రాధాన్యత ఓటును సరోత్తం రెడ్డి కి వేసి గెలిపించాలి అని కోరారు. ఎన్నికల హామీలుగా ఉద్యోగులకు , ఉపాధ్యాయులకు మీరిచ్చిన హామీలు ఏమయ్యాయి అన్నారు ఇప్పటి వరకు 4 డి ఎ లు లేవు పీఆర్సీ లేదు ,బిల్లులు మంజూరు కావడం లేదు సి పి ఎస్ రద్దు చేయలేదు 2003 డి ఎస్ సి అభ్యర్థులకు ఓ పీ సి అమలు చేయడం లేదు జూనియర్ ఇంటర్ కాలేజి లలో లెక్చరర్ ల భర్తీ కాలేదు అని అన్నారు. వరంగల్ జిల్లాలో 317 జీ వో ప్రకారం చాలా మందికి న్యాయం జరగలేదు అన్నారు. ముఖ్యంగా 2003 డి ఎస్ సి లో ఎంపికైన వారిలో ఎక్కువ మంది స్కూల్ అసిస్టెంట్ లు వరంగల్ లోనే ఉన్నారు వారందరికీ ఓ పి సి అమలు చేయాలని కేంద్ర జీ వో ఇచ్చినా వీళ్ళు అమలు చేయడం లేదు అని అన్నారు. మరి ఇంకెందుకు కాంగ్రెస్ పార్టీని ఉపాధ్యాయులు నమ్మాలి అని ఇప్పటికయినా టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు, మేధావులు ఆలోచించి ఓటు వెయ్యాలి అని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న నాయకుడు సరోత్తం రెడ్డి గెలి పించాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా బి జీ పీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి మాజీ అధ్యక్షురాలు రావు పద్మ తదితరులు పాల్గొన్నారు.



# జూనియర్ కళాశాల విద్యార్థిపై చేయి చేసుకున్న విలేఖరి

ఆందోళనకు సిద్ధమవుతున్న విద్యార్థి సంఘాలు.

చిట్యాల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిపై ఓ లోకల్ ఛానల్ విలేఖరి చేయి చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది . విద్యార్థులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రంలో నీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం వీడుకోలు సమావేశం జరిగింది. కార్యక్రమానికి కవరేజ్ కోసం వెళ్ళిన ఓ లోకల్ ఛానల్ విలేఖరి అకారణంగా ఇంటర్ విద్యార్థిపై చేయి చేసుకున్నట్లు చెప్పారు. దీంతో ఆగ్రహించిన విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తూ గొడవకు దిగిన ట్లు సమాచారం. పరిస్థితిని అదుపు చేసే ందుకు 100 కి పోలీసులకు సమాచారం అందించినట్లు చెప్పారు. పోలీసులు హుటాహుటిన కళాశాలకు చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ సంఘటనపై విద్యార్థి సంఘాలు ఆందోళన సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా కాలేజ్ గేటు వద్ద స్వల్ప గొడవ జరుగుతుండగా వెళ్లి తెలుసుకునే లోపే విద్యార్థులు వెళ్లిపోయారని తెలిపారు.

# వర్కింగ్ జర్నలిస్టులు అందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలి

ములుగు జిల్లా నాయకులు చల్లగురుగుల రాజు, సంఘ రంజిత్

**ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో యూనియన్ సభ్యత్వాలను శనివారం జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్ కుమార్ లు కలిసి యూనియన్ సభ్యత్వ నమోదు కార్ర్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ఏ యూనియన్లు ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి సభ్యునికి 5 లక్షల ప్రమాద భీమా ను రాష్ట్రం అంతటా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు మాట్లాడుతూ ఈ యొక్క సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క జర్నలిస్టు ఉపయోగించుకోవాలని, ములుగు జిల్లాలోని జర్నలిస్టులందరూ సభ్యత్వం తీసుకొని దీనివల్ల వల్ల కలిగే ప్రయోజనాలను సభ్యులందరికీ వివరించారు. అదేవిధంగా విలేకరులందరం కలిసి ఐకమత్యంగా పోరాడాలనేదే మన యూనియన్ యొక్క లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ జె యు ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు పడమటింటి నగేష్, కోశాధికారి పొన్నాల స్వామి, ఉపాధ్యక్షులు ఏ నరేష్,హరినాదం, కునూరు మహేందర్ ,కిరణ్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ తిప్పనపల్లి రాజు,కే రాజు, సభ్యులు కె అనిల్ కుమార్, ఎం సంపత్, కోటిలింగాచారి, సంపంగి సాంబరాజు, కె రవి, గంద్రత్ విజయాకర్, రమేష్ ,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# మహాశివ జ్యోతి సెలబ్రేషన్స్ కార్యక్రమానికి హాజరైన ఆర్డీవో డిఎస్పి

ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :

బ్రహ్మకుమారీస్ ములుగు శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మహాశివ జ్యోతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ నెలాఖరులో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దేశవ్యాప్తంగా శివపార్వతుల కళ్యాణం జరగనుంది. దీన్ని పురస్కరించుకొని ప్రజల్లో భక్తి భవాని నెలకొల్పేందుకు ములుగు బ్రహ్మకుమారి శాఖ ఆధ్వర్యంలో వైభవోపేతంగా శివజ్యోతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఆర్డీవో వెంకటేష్, ములుగు డిఎస్పి రవీందర్, తహసిల్దార్ విజయభాస్కర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, మరియు బ్రహ్మకుమారి ములుగు బ్రాంచ్ సభ్యులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడి కేంద్రాలకు తాళాలు

**-అంగన్వాడి**

**సూపర్‌వైజర్స్ పర్యవేక్షణ శూన్యం**

*బయ్యారం,ఫిబ్రవరి22,(ప్రభాతవార్త):*

బయ్యారం మండలంలోని పలు అంగన్వాడి కేంద్రాల్లో నామమాత్రంగా విధులు నిర్వహిస్తున్నారని, అంగన్వాడి సెంటర్‌లలో ఆయాలతో విధులు నిర్వహిస్తూ టీచర్లు వారి సొంత పనుల్లో నిమగ్నమైతున్నారని అనేక ఆరోపణలు వెలువడుతున్నాయి. మండలంలోని 29పంచాయతీ పరిధిలో 90మినీ, మెయిన్ అంగన్వాడి సెంటర్లల్లో టీచర్లు విధులు నిర్వహిస్తున్నారు. శనివారం కాచపల్లి పంచాయతీ పరిధిలోని మొట్లగూడెం, కోయగూడెం, చొక్లతండా, సోమ్లతండా, పాప్లీతండా పంచాయతీ పరిధిలోని




చంచుబంధం తండా మినీ అంగన్వాడి కేంద్రాలకు తాళాలు వేసి ఉన్నాయి. కిష్టాపురం అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడి టీచర్ విధులకు హాజరుకాకుండా ఆయాలతో మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లలకు పౌష్టికాహారం ఇస్తూ విద్యాబుద్ధులు నేర్పుటకు అంగన్వాడి సెంటర్లు ఏర్పాటు చేయగా మండలంలోని పలు అంగన్వాడి సెంటర్లపై సూపర్‌వైజర్ల పర్యవేక్షణ లేకపోవడంతో అంగన్వాడి కేంద్రాల్లోని టీచర్లు, ఆయాలు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అంగన్వాడి టీచర్లు వారి సొంత గ్రామాల్లో మొక్కుబడిగా విధులు నిర్వహిస్తూ వారి సొంత పనుల్లో నిమగ్నమైతున్నట్లు చిన్నారుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీనిపై మండల అంగన్వాడి సూపర్‌వైజర్‌కు ఫోన్ చేయగా వారు అందుబాటులో లేరు. దీంతో మహబూబాబాద్ జిల్లా అంగన్వాడి సిడిపిఓ శిరీషను వివరణ కోరగా అంగన్వాడి టీచర్లు సూపర్‌వైజర్లకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా సెంటర్లకు తాళాలు వేస్తే టీచర్లతో పాటు సూపర్‌వైజర్‌కు మెమోలు జారీ చేస్తామని తెలిపారు. ఈ విషయంపై మండల సూపర్‌వైజర్‌లకు ఫోన్ చేసి పూర్తి సమాచారం తీసుకొని బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# డబ్బా పాలు తాగిన కవల పిల్లల మృతి

**పాలు పట్టిన కొద్దిసేపటికే నిద్రలోనే**

**ఇద్దరు 4 నెలల కవలల మృతి**

**కుటుంబంలో విషాదం**

*గణపురం ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త)*

డబ్బా పాలు సేవించి ఇద్దరు కవలలు మృతి చెందిన సంఘటన మండలంలోని గొల్లపల్లిలో చోటుచేసుకుంది పూర్తి వివరాల్లోకి వెళితే గొల్లపల్లి గ్రామానికి చెందిన మర్రి లాస్య అశోక్ దంపతుల 4 నెలల కవలలు ఒకరు బాబు ఒకరు పాప జన్మించారు. తల్లి లాస్య కు సరిపడా పాలు లేకపోవడంతో పుట్టినప్పటి నుండి డబ్బా పాలు కొనుగోలు చేసి చిన్నారులకు పట్టిస్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం గణపురం మండల కేంద్రంలోని మెడికల్ షాపులో ఓ కంపెనీకి చెందిన పాల పౌడర్ డబ్బా లాస్య కుటుంబ సభ్యులకు కొనుగోలు చేశారు. శనివారం ఉదయం 8 గంటలకు ఒకసారి,10 గంటలకు మరోసారి కవల పిల్లలకు పాలు



పట్టించి పడుకోబెట్టారు. మధ్యాహ్నం సమయంలో ఇద్దరు చిన్నారుల్లో ఇలాంటి కదలిక కనిపించకపోవడంతో తల్లి లాస్య ఆందోళన చెంది వారిని అటు ఇటు కదిలించిన ఎలాంటి స్పందన స్పర్శ లేకపోవడంతో పాటు ముక్కు నుండి ఇద్దరు చిన్నారులకు పాలనురుగు కారుతూ కనిపించింది. దీంతో హుటాహుటినా స్థానిక ఆర్ఎంపీ వద్దకు చిన్నారులను తరలించారు పరిస్థితి విషమంగా ఉందని, ఆసృత్రికి వెళ్లాలని సూచించగా.. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పౌడర్ పాలు తాగడం వల్లే పిల్లలు మృతి చెందినట్లు తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న బిడ్డలు కనుల ముందే విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చిన్నారుల మృతి విషయమై గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గొల్లపల్లి చేరుకుని చిన్నారులకు



పట్టించిన పాల డబ్బాను మిగిలి ఉన్న పాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. చిన్నారుల మూర్తితో గొల్లపల్లిలో విషాద చాయలు అలుముకున్నాయి. పోలీసుల దర్యాప్తులో చిన్నారుల మృతికి కారణాలు తెలిసే అవకాశం ఉంది.

# అధికారంలో ఉండి.. ప్రతిపక్షాలపై బురద చల్లడం సిగ్గుచేటు

**రాజలింగమూర్తి హత్య పై వెంటనే**

**విచారణ వేగవంతం చేయాలి**

**బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు**

**మోతే కరుణాకర్ రెడ్డి**

**వ్యవసాయం మార్కెట్ కమిటీ మాజీ**

**చైర్మన్ పాలాసాని లక్ష్మీ నరసింహా రావు**

*గణపురం ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త)*

అధికారంలో ఉండి..ప్రతిపక్షాలపై బురద చల్లడంసిగ్గుచేటని,రాజలింగమూర్తి హత్య పై వెంటనే విచారణ వేగవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి,వ్యవసాయం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాసాని లక్ష్మీ నరసింహా రావు అన్నారు,శనివారం గణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే



కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ నాయకుల కుయుక్తులను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంటున్నారని హత్యతో సంబంధంలేని వ్యక్తులను అపాదించేలా కాంగ్రెస్ నాయకులు కుట్ర పండుతున్నారని అన్నారు.హత్య విషయంలో రాజకీయం చేయడం మంచిది కాదని, హత్య కు భూ వివాదాలు కారణమని స్థానిక ప్రజలు, పోలీసులు చెప్పున్నప్పటికి, కావాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు,మాజీ మంత్రి హరీష్ రావు,మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.మీ పార్టీలో అంతర్గత స్వేచతో కొట్లాడుకునే మీరు ప్రజలను పక్కదారి పట్టించేందుకు చిల్లర మాటలు మానేయాలని. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డిపై ఇంకొకసారి నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, కార్యదర్శి పేరాల దేవేందర్ రావు కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి,మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య, సీనియర్ నాయకులు జానయ్య, బొట్ల స్వామి, మార్త సుధాకర్, గాజర్ల రాజు,సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గంధం సుధాకర్, ధర్మరావుపేట గ్రామ కమిటీ ప్రెసిడెంట్ ఆకుల రాజకుమార్, ఒడెలు సాయి, చక్రి, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు...

## ఫ్రీ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



మార్చి 8 న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ కంటే ముందు ఈనెల 26 నుండి మార్చి 7 వరకు ఫ్రీ లోక్ అదాలత్ లు నిర్వహించడం జరుగుతుందని, కక్షిదారులు రాజీ మార్గంలో కేసులు పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు తెలిపారు. రాజీ మార్గంలో పెద్దఎత్తున కేసులు పరిష్కారం చేసే ఉద్దేశంతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో లోక్ అదాలత్ లు నిర్వహించడం జరుగుతుందని జడ్జి తెలిపారు. రాజీ పడదగిన అన్ని సివిల్, క్రిమినల్, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, వైవాహిక కేసులు, ఆస్థి తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులు పరిష్కరించబడతాయని వారు అన్నారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని, విలువైన సమయం, మనశాంతి మరియు డబ్బు కోల్పోవాల్సి వస్తుందని జడ్జి అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గమని, సోదరభావంతో స్నేహపూర్వక వాతావరణం లో ప్రజలు జీవించాలని వారు సూచించారు.

## ఘనంగా వరల్డ్ థింకింగ్ డే

*కోల్ బెల్ట్, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త*




భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ భూపాలపల్లి ఏరియా ఆధ్వర్యంలో శనివారం వరల్డ్ థింకింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. రాబర్ట్ బీడెన్ పోల్ జన్మదినం పురస్కరించుకుని ప్రతిఏటా వరల్డ్ థింకింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా శనివారం సర్వమత ప్రార్థనలు చేశారు. ప్రపంచ శాంతి ప్రగతి యాత్ర ర్యాలీని జీఎం రాజేశ్వర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ మారుతి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ ,స్కౌట్ లీడర్లు సంజీవరావు, శ్రీనివాసరావు, రాజమౌళి, రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ తరగతి పరీక్షకు అన్ని ఏర్పాట్లు

**ఎం జె పి ప్రిన్సిపాల్ జి. విజయ**

*రేగొండ, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త :*



నేడు ఐదవ తరగతి కామన్ ప్రవేశ పరీక్ష కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు లింగాల క్రాస్ వద్ద నిర్వహిస్తున్న ఎం జె పి ప్రిన్సిపాల్, పరీక్షా చీఫ్ సూపర్ డెంట్ జి విజయ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీనగర్ కు చెందిన ఎంజెపి బాలికల గురుకుల పాఠశాల లింగాల క్రాస్ వద్ద నిర్వహిస్తున్నారు. ఈ గురుకుల పాఠశాలలో 5వ తరగతి కామన్ పరీక్ష కేంద్రంగా అధికారులు ఏర్పాటు చేశారు. కాగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయ అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 231 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రానికి ఉదయం 10 గంటలకు చేరుకోవాలని, 11 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని తెలిపారు. బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులు, హాల్ టికెట్, పరీక్ష ప్యాడ్ విద్యార్థులు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించమని పేర్కొన్నారు.




# ఆరోగ్యానికి దివ్యౌషదం తెల్లకల్లు

**ప్రకృతిసిద్దంగా లభించే కల్లునే సేవించాలి..**
**కులవృత్తులను ప్రోత్సహించాలన్నదే మా లక్ష్యం..**
**ఇంగ్లీస్ మందులు ఆరోగ్యానికి హానికరమే..**
**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

*మహాముత్తారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*



తెలంగాణలో సురాపానకంగా బావించే తెల్లకల్లు ఆరోగ్యానికి దివ్య ఔషధంగా పని చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు. శనివారం ఉదయం మహాముత్తారం మండలం సింగారం గ్రామంలోని తాటివనంలో ఆయన తాటికల్లు సేవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రకృతి సిద్దంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. తెల్లకల్లును డాక్టర్లు, శాస్త్రవేత్తలు సైతం చెబుతుంటారని, అనేక వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుందని ఆయన వివరించారు. ప్రతి రోజు గౌడలు ఉదయం, సాయంత్రం తాటి చెట్లు ఎక్కి తాటి కల్లు తీసి మన ఆరోగ్యం కోసం కష్టపడుతుంటారని ఆయన కొనియాడారు. కులవృత్తులను ప్రోత్స హించాలన్నదే తన లక్ష్యమని, గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సైతం తెల్లకల్లు సేవించి కల్లు ప్రత్యేకతను చాటానని, ఈనాడు మళ్లీ మంథని కేంద్రానికి 75కిలో మీటర్ల దూరంలో ఉన్న సింగారం వచ్చి ఇక్కడి నుంచి కల్లు విశిష్టతను చెప్పడం జరుగుతుందన్నారు. ఇంగ్లీష్ మందులైన రమ్ము, బ్రాండీ, విస్కీ, బీర్‌లాంటివి సేవిస్తే ఆరోగ్యం చెడిపోతుందని, ఆ బాటిల్స్ పైనే ఆరోగ్యానికి హానికరం అని రాసి ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. సింగారం గ్రామంలో ఆరువై పాల్లు ఉన్నాయంటే ఇక్కడ ఎక్కువ శాతం గౌడలు ఉంటారన్నారు.ప్రకృతి సిద్దంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

## టిఆర్ఎస్ నాయకులు కారు కూతలు మానుకోవాలి

**టిడిపి నియోజకవర్గ బాధ్యులు అందే భాస్కరాచారి**

*మహాముత్తారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*



తెలుగుదేశం పార్టీని, జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిలు కారు కూతలు మానుకోవాలని టిడిపి మంథని నియోజకవర్గ బాధ్యులు అందే భాస్కరాచారి అన్నారు. తెలుగుదేశం పార్టీ సెంటిమెంటును రగిలించి గత ఎన్నికలలో 10 సంవత్సరాలు లబ్ధి పొందిన బీఆర్ఎస్ మళ్లీ అదే పందాలో వచ్చి లాభపడాలి అని చూడటం అత్యాశే అవుతుందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ప్రజలు మీ వంకర బుద్ధి ప్రయత్నాలు ఎత్తుగడలు అన్ని గమనించారని అది అసెంబ్లీ ఎన్నికలలో నిర్ధారణ అయిందని, అహంకారపూరితమైన మాటలే మిమ్మల్ని మూలకు కూర్చోబెట్టాయని, పార్లమెంటు ఎన్నికలలో మీకు గుండు సున్నా ఇచ్చారని, ఈ ఓటమి లతో దిక్కుతోచని పరిస్థితులలో ఉన్న మీరు తెలుగుదేశం పార్టీని, మా నాయకులను కార్నర్ చేయడం వలన మీకు ఎలాంటి ఉపయోగం ఉండదని అన్నారు. ఎందుకంటే తెలుగుదేశం పార్టీ ఈ తెలంగాణలో కార్యకర్తలతో నిండినటువంటి పార్టీ అని తెలంగాణకు నిజమైన న్యాయం చేసినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ మా నాయకుడు చంద్రబాబు అని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ అని ప్రజలకు తెలుగుదేశం పార్టీ వల్ల ఎంత లబ్ధి పొందామొ తెలుసని, రాబోయే రోజుల్లో మా నాయకుడు చంద్రబాబుని చూపించి ఎన్నికల్లో సత్తా చాటుతామని అన్నారు. ఇంకా మిమ్మల్ని ఎలా ప్రజలు నమ్ముతారు అని అనుకోవడం మీకు సిగ్గుచేటని అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వాన్ని మంథని నియోజకవర్గం తరఫున హెచ్చరిస్తున్నట్లు అందె భాస్కరా చారీప్రకటించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

*మహాముత్తారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*



ఐటి పరిశ్రమలు , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ , కరీంనగర్, పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్పోర్స్ డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా బోర్లగూడెం జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో డాక్టర్ వుట్కూరు నరేందర్ రెడ్డికి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగమళ్ల దుర్గయ్య, పీఏసిఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లు, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ మోతుక్కూరు రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు నవరమ్ నాయక్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు నూకల రవి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాటి లచ్చయ్య గౌడ్, ఓలపు శంకరయ్య, సుదాటి సుగుణాకర్ రావు, బిలుగు తిరుపతి, యువజన కాంగ్రెస్ నాయకులు, మారుపాక రాజేంద్రప్రసాద్, గుండాల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ అడవులను సంరక్షించుకోవాలి

**కాటారం డిప్యూటీ రేంజ్ అధికారి సురేందర్**

*కాటారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ అడవుల సంరక్షణను బాధ్యతగా భావించి ఎలాంటి హాని కల్గకుండా చూసుకోవాలని కాటారం అటవీ శాఖ డిప్యూటి రేంజ్ అధికారి సురేందర్ తెలిపారు. కాటారం మండలం గుమ్మళ్లపల్లి, ఆదివారంపేట గ్రామాల్లో శనివారం గ్రామస్థులకు అడవుల సంరక్షణ, అగ్ని ప్రమాదాల నివారణ, పులి కదలికలపై అటవిశాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అటవి చట్టాలు, వన్య ప్రాణులను వధిస్తే వర్తించే చట్టాలను గూర్చి వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటి రేంజ్ అధికారి మాట్లాడుతూ.. అడవులు విస్తారంగా ఉంటేనే సమయానికి వర్షాలు కురుస్తాయని పర్యావరణం అనుకూలంగా ఉంటుందన్నారు. వేసవి కాలంలో అడవుల్లో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అడవుల్లో మంటలు అంటిస్తే కఠిన చర్యలు తప్పవని మంటలు వ్యాపించడం గమనిస్తే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అడవుల్లో వంటలు చేయడం, పొగత్రాగడం లాంటివి చేయవద్దన్నారు. ఉచ్చులు, కరెంట్ తీగలు లాంటివి అమర్చి వన్యప్రాణులను వధిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. అడవుల్లో పులి సంచరిస్తున్నట్లు ఆనవాళ్లు ఉన్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాత్రి పూట అటవి ప్రాంతంలోకి వెళ్లవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో యామన్ పల్లి డిఆర్ ఓ శ్రీనివాస్, దామెరకుంట ఎఫ్ఎస్ఓ పొడేటి చంద్రశేఖర్, బీట్ అధికారులు అశోక్, సంజీవ్, మోయినోద్దిన్, రాజ్ కుమార్, మోనకౌసర్, జయలక్ష్మి, రాజేందర్, బేస్ క్యాంపు సిబ్బంది. వాచర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు టీజీ సెట్ పరీక్ష

*కాటారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం గురుకులాల్లో 20252026 సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశం కోసం, అదే విధంగా 6 నుంచి 9 తరగతుల్లో బ్యాక్ లాగ్ ఖాళీల కొరకై నేడు తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు నిర్వహిస్తున్నట్లు స్థానిక గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్/ జయశంకర్ జిల్లా గిరిజన గురుకులాల సమన్వయ అధికారి హెచ్ . రాజేందర్ శనివారం ప్రకటనలో తెలిపారు. ,బాలుర కళాశాల పరీక్షా కేంద్రం నందు 480 మంది విద్యార్థులు, బాలికల కళాశాల పరీక్షా కేంద్రం నందు 360 విద్యార్థులకు పరీక్ష కేంద్రాన్ని కేటాయించడం జరిగిందని, విద్యార్థులు వచ్చేటప్పుడు హాల్టికెట్ బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మరియు ఆధార్ కార్డు తీసుకొని కేటాయించిన పరీక్షా కేంద్రానికి ఉదయం 9 గంటల వరకు చేరుకోవాలని తెలిపారు. పరీక్షకు కావలిసినవి ఆధార్ కార్డు, హాల్ టికెట్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తప్పకుండా ఉండాలని తెలియజేశారు.

## బీఎస్పీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

*కాటారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*



బహుజన్ సమాజ్ పార్టీ బలపరిచిన మెదక్, ఆదిలాబాద్, నిజామబాద్, కరీంనగర్ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గౌడ్ మరియు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి యటకారి సాయన్న ముదిరాజ్ పట్టభద్రుల ఓటర్లు మరియు టీచర్స్ ఓటర్ల మొదటి ప్రాధన్యత ఓటువేసి గెలిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్ కోరారు. నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి, పేదవర్గాల నుండి ఎదిగిన విద్యావంతుడు, మేధావి, బహుజన బిడ్డ, తన 19సంవత్సరల అసిస్టెంట్ ప్రొపెసర్ ఉద్యోగాన్ని వదలి నిద్యోగులగొంతు, శాసన మండలిలో బలంగా వినిపించి ప్రభుత్వన్నీ నిలదీసి నిరుద్యోగుల సమస్యలు పరిస్కారంతో పాటు రాష్ట్రంలో ప్రభుత్వం మెరుగైన విద్యావిధానం కోసం, బడ్జెట్ కేటాయించేలా శాసనమండలిలో గళం వినిపించేందుకు నిరుద్యోగుల పక్షాన అండగా పోరాటం చేయడానికి పట్టభద్రుల ఎమ్మెల్సి బరిలోఉ న్నప్రసన్న హరికృష్ణకి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. విద్యను కార్పొరేట్ చేసి వ్యాపారంచేస్తూ ఆస్తులు సంపాదించుకోడానికి కొందరు ఎమ్మెల్సీగా కొందరు విద్యాసంస్థల యజమానులు పోటీ చేస్తున్నారని వారు స్వార్ధ ప్రయోజనాల పరమావధిగా భావించే వ్యక్తులను ఓడించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఓటర్లకు సంబంధించిన ఓటర్ లిస్టును డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగిందని తెలిపారు.

## పట్టుబద్రులు బిజెపి అభ్యర్థి చిన్నమలై అంజిరెడ్డిని గెలిపించండి

**జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి**

*కాటారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*



ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజామాబాద్ గ్రాడ్యుయేట్ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ అంజిరెడ్డి చిన్న మైల్ గారికి మీ మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని శాసనమండలి లో ప్రశ్నించే గొంతును బలపరచండని జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గారెపల్లి, కాటారం పలు పాఠశాలలో మరియు పట్టుభద్రుల ఇంటికెళ్లి ఉద్యోగులకు, నిరుద్యోగులకు, గ్రాడ్యుయేట్లకు భారతీయ జనతా పార్టీ చేస్తున్న పోరాటం గురించి వివరిస్తూ ప్రచారం చేయడం జరిగిందన్నారు. మండల కో కన్వీనర్ బండం మల్లారెడ్డి, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జిల్లాల శ్రీశైలం, మండల పచ్చీస్ ప్రభారీలు మంత్రి సునీల్, బొంతల రవీందర్ ముదిరాజ్, ఇంజపురి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల వడ్డేపల్లి లో ఉచిత నేత్ర పరీక్ష శిబిరం

## డా. సుహాసిని, వైస్ ప్రిన్సిపల్

*ప్రభాత వార్త, హన్మకొండ (విద్యా విభాగం) ఫిబ్రవరి 21:*

స్థానిక పింగిలి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), హెల్త్ క్లబ్, జంతుశాస్త్ర విభాగము మరియు శరత్ మ్యాక్సీ విజన్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఉచిత నేత్ర వైద్య పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. జి సుహాసిని మాట్లాడుతూ సకాలంలో నేత్ర పరీక్ష చేయించుకోవడం,



కంటి సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తించడం ఎంత ముఖ్యమో వివరించారు. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకునే జాగ్రత్తలు, రక్షణ చర్యల గురించి వివరించి సమాజ హితానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలు ఎంత ప్రాముఖ్యమైనవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి సుభాషిని,।శీతిది కోఆర్డినేటర్ డా.డి.సురేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.జి. అరుణ, జంతుశాస్త్ర అధ్యాపకులు డా. జై.లకన్ సింగ్, డా. టి.మహేష్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బంధన్ పెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్త కుమారిని పెండ్లికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 22*

స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు. వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రోజు రాయపర్తి మండలం,బందనపెల్లి గ్రామానికి



చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,గుగులోత్ రజితకిషన్ నాయకుల కుమారుడు అరుణ్ కుమార్శిరీష ల వివాహ వేడుకలో పాల్గొని,నూతన వధువు వరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన. మాజీ టీపీసీసీ కార్యదర్శి ..బిల్లా సుధీర్ రెడ్డి ,తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు ..జాటోత్ హామ్య నాయక్ ,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి ,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్ మండల ముఖ్య నాయకులు ఉల్లంగుల నర్సయ్య,రెంటల గోవర్ధన్ రెడ్డి,ఎండి నయీమ్,మునావత్ మోహన్ నాయక్ ,గ్రామ పార్టీ అధ్యక్షుడు బాసాటీ కిషన్ రావు, మాజీ సర్పంచ్ కోడగాని ఉమా యాదగిరి,దేదావత్ రామా నాయక్ మాజీ సర్పంచ్ భూక్య లక్య,కందుకూరి కృష్ణ, కుసుంబాచారి,కౌడాగాని రమేష్ లెక్క బాబు తదితరులు,పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో నాయకులు సమన్వయంతో పని చేయాలి.

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

*శాయంపేట,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:*

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని ఎస్వీకేకే ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో కొత్త పాత తేడా లేదని అందరూ పార్టీ సూచనల మేరకు పనిచేయాలని పిలుపునిచ్చారు. స్థానిక పోరులో గెలుపే లక్ష్యంగా, కంకణ బద్ధులై గ్రామాలలో కాంగ్రెస్ జెండా ఎగరాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు దక్కుతాయని, కష్టపడని వారికి గుర్తింపు ఉండదని వెల్లడించారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల పై క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటిస్తూ, ప్రజలకు వివరించాలని కోరారు.అభ్యర్థులను ఎవరిని ప్రకటించిన వ్యక్తిగతంగా ఈర్షలు, వర్గ విబేధాలు లేకుండా సమన్వయంతో పని చేసి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. పార్టీ నిర్ణయాలు ఎవరు ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని కార్యకర్తలకు హెచ్చరించారు. స్థానిక పోరులో పార్టీ బలోపేతానికి, గ్రామాలలో ప్రజల సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పార్టీ పైన శ్రద్ధలేని నాయకులు పదవులు తీసుకోవద్దని అన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వ లోపాలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, గ్రామశాఖలలో ఎవరైనా సరే పనిచేయకుంటే పదవులు తొలగిస్తామని తెలిపారు. లోపాలుంటే సరిదిద్దుకోవాలని అధికారం శాశ్వతం కాదని కార్యకర్తలకు సూచించారు. అధికారం ఉన్నదని ఎవరు కూడా విర్రవీగద్దని హెచ్చరించారు. పేదోళ్ల కష్టం, నియోజకవర్గ సమస్యలే వ్యాపారమని, మట్టిలో కలిసేంత వరకు ఎజెండా ఇదేనని స్పష్టం చేశారు. రౌడీయిజం, అల్లర్లు, బెదిరింపులు, ధార్మారిజం, మన ప్రభుత్వంలో నడవదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కటంగూరి రాం నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, వెజెస్ బోర్డు మెంబర్ బాసాని చంద్రప్రకాష్,పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి,చల్లా చక్రపాణి, అబ్బు ప్రకాశ్ రెడ్డి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు శానం కుమారస్వామి, వైద్యుల వెంకటరాజిరెడ్డి, కందకట్ల రవి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదు నాగరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుబాసి కృష్ణమూర్తి, వరదరాజు, చిందం రవి, మార్కండేయ, చింతల రవిపాల్, రాజేందర్, కట్టయ్య, ఎండి హైదర్, జంగారెడ్డి, హింగే భాస్కర్, పాల్గొన్నారు.



# కన్న ఊరి కోసం.. గ్రామ ప్రజల కోసం..

## గ్రామ అభివృద్ధిలో ముందుంటా..!

*శాయంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:*

కన్న ఊరి కోసం, గ్రామ ప్రజల కోసం, గ్రామ అభివృద్ధికై ముందుంటానని శాయంపేట మాజీ జెడ్పిటిసి వంగల రమాదేవి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. గత నాలుగు రోజులుగా కొప్పుల గ్రామంలో భూలక్ష్మి (బొడ్రాయి), పోచమ్మ తల్లి తల్లి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నామని అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో, పండగని ప్రశాంతంగా జరుపుకున్నమని, శుక్రవారం రాత్రి కృతజ్ఞత సభని జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. గత నాలుగు రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామంలో చేస్తున్న పనులను, పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి తాపీ మేస్త్రీలు చేసిన పనులను గుర్తించి వారికి శాలువాతో సన్మానం చేశామని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలో ఈ పండగ ప్రశాంతంగా జరుపుకునేందుకు సహకరించిన మిత్రులకు, సహచరులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.




# హనుమకొండ డిపోలో ఉద్యోగులకు పవర్ శిక్షణా తరగతులు

## ప్రయాణికులే మన సంస్థకు ఆస్తులు

## డిపో మేనేజర్ ధరమ్ సింగ్

*ఫిబ్రవరి 22, ప్రభాతవార్త బాలసముద్రం :*

ప్రైవేటుకు దీటుగా ఆర్టీసీ బస్సులు నడిపినప్పుడే సంస్థ మరింత లాభాల బాటలో ఉంటుందని, కాబట్టి ప్రైవేట్ వాహనాలతో పోటీపడుతూ ఆర్టీసీని ప్రజలు, ప్రయాణికులు ఆకర్షించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అది కేవలం కండక్టర్ డ్రైవర్ల చేతులలో ఉంటుందని హనుమకొండ డిపో మేనేజర్ ధరమ్ సింగ్ అన్నారు. శనివారం ఆర్టీసీ ఉద్యోగులకు పవర్ శిక్షణా తరగతుల లో ఉద్యోగులను ఉద్దేశించి డిపో మేనేజర్ ధరం సింగ్ మాట్లాడుతూ ప్రయాణికులతో ప్రతి ఒక్క డ్రైవర్, కండక్టర్ లు సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని వారిని మర్యాదపూర్వకంగా బస్సుల్లోకి ఆహ్వానించాలని అన్నారు. ఉద్యోగుల ప్రయాణికులతో సత్సంబంధాలు ఎంత మెరుగుపరుచుకుంటే సంస్థకు అంత ఆదాయం వస్తుందని తద్వారా దేశంలోనే తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ ముందుండే విధంగా ఉద్యోగులందరూ కృషి చేయాలని ధరంసింగ్ అన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజనార్ ఆదేశాలపై సంస్థ ఉద్యోగులకు ఈ పవర్ శిక్షణ తరగతులు ప్రారంభించామని అన్నారు. ఈ తరగతులలో ప్రధానంగా డ్రైవర్, కండక్టర్ ల యొక్క స్థితిగతులను తెలుసుకు కొరకు, మరియు డ్రైవర్ల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సేఫ్టీ వార్డెన్లను, నియమించడం జరిగిందని అన్నారు. అలాగే ఉద్యోగులందరికీ ప్రతి డిపోలో హెల్త్ వాలంటీర్లను కూడా నియమించడం జరిగిందని అన్నారు. ఉద్యోగులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, విధులు నిర్వహించే సమయంలో ఎటువంటి ఒత్తిళ్లకు లోను కావద్దని అన్నారు. అలాగే ఇంటి సమస్యలు ఏమైనా ఉంటే ఇంటి వద్ద వదిలివేలని, డ్యూటీ చేసే సమయంలో కేవలం విధులకు సంబంధించిన ఆలోచన తప్ప మరేది ఉండకూడదని అన్నారు. అలాగే మహాలక్ష్మి పథకం అమలను చిత్తశుద్ధితో అమలు చేయాలని, పథకం అమలులో ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించి మంచి మాటలతో వారిని ఆకట్టుకొని బస్సుల్లో ప్రయాణించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, తద్వారా ఆర్టీసీ ఆదాయం పెరిగి దేశంలోనే అత్యున్నత స్థానంలో తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ముందుండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాజియాతో పాటు డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.





# ఇరిగేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే.

## రైతులకు సాగునీటి సరఫరా గురించి ఆరా తీసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 22*

ఇరిగేషన్ శాఖ ఉన్నాతధికారులతో ఫోన్ లో మాట్లాడి సాగు నీరు సరఫరా చేసే విధానాలను అడిగి తెలుసుకున్న పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారు.పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారు. ఇటీవలి కాలంలో రైతులకు సాగునీరు సరఫరా చేసే విధానంపై ఇరిగేషన్ శాఖ ఉన్నత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. వారు ప్రజల సమస్యలు, ముఖ్యంగా నీటి కొరత కారణంగా పంటల పరిస్థితి దృష్ట్యా, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సంబంధించిన రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. రైతులకు సాగునీరు అందించడం ముఖ్యమైన పని మరియు ఇది వారి జీవనోపాధి కోసం అవసరం అని చెప్పారు. వారి మాటల్లో, ఇది ఒక విస్తృత సమస్య కావడంతో అధికారులు ప్రతిభతో, చిత్తశుద్ధితో వ్యవహరించాలని, రైతుల కోసం మనం అండగా నిలవాలని కోరారు..నీరు



అందరికీ సమానంగా, క్రమంగా మరియు సమయానుకూలంగా చేరవలసిన అవసరం బాధ్యత అని అన్నారు రైతులకు ఎదురయ్యే అనేక కష్టాలను తగ్గించడానికి, వారి పంటలను సంరక్షించడానికి, మరియు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి దోహదం చేయగలవని వారు ఆశించారు.

# ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా కలెక్టర్

**వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ**
**విద్యార్థులతో కలిసి భోజనం**
**విద్యార్థులు లక్ష్య సాధించాలి**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





**ములుగు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ములుగు మండలం జాకారం లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/జూనియర్ కళాశాల బాలుర వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆక స్మికంగా సంద ర్శించారు. వసతి గృహం లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు పరిశీ లించారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. టీచర్స్,మెస్ కమిటీతో భోజనం ఎలా ఉంటుం దని అడిగి తెలుసు కున్నారు. రోజూ వారీగా భోజనాన్ని ఎవరెవరు రుచి చూస్తున్నారని అడిగారు. అలాగే బియ్యం బస్తాలలో ఉన్న బియ్యాన్ని చూసి, బియ్యం స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేశారు. బియ్యాన్ని ఎప్పుడెప్పుడు శుభ్రం చేస్తున్నారని వంట ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. ఏ రోజుకారోజు బియ్యాన్ని శుభ్రం చేస్తామని వారు తెలిపారు. బియ్యంలో పురుగులేమీ రావడం లేదు కదా అని ఆరా తీశారు. రావడం లేదని నిర్వహకులు తెలిపారు. అలాగే నిల్వ ఉంచిన కూర గాయలను కలెక్టర్ పరిశీ లించారు. తర్వాత విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. భోజనం చేస్తూ విద్యార్థులతో కాసేపు ముచ్చ టించారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నా, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తూ న్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. అంతకముందు విద్యార్థుల స్టడీ అవర్ ను పరిశీలించారు. పదో తరగతి పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు చెబుతూనే.. జీవిత లక్ష్యం ఏమిటని కుశల ప్రశ్నలను సంధించి విద్యార్థుల నుండి సమా ధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలని సూచిం చారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడికి గురి కావొద్దని సూచించారు. పది ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని, భవిష్యత్ లక్ష్య సాధనకు దిక్సూచి అని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

**ఈనెల 24 జరిగే కలెక్టరేట్ల ముట్టడి**
**విజయవంతం చేయాలి**
**టిడబ్ల్యూ జె ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు**
**పిట్టల మధుసూదన్**



**ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలనీ,ఈనెల 24 జరిగే కలెక్టరేట్ల ముట్టడి విజయవంతం చేయాలనీ టిడబ్ల్యూ జె ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్ పిలుపునిచారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరువ చూపాలని అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలో పిట్టల మధుసూదన్ మాట్లాడుతూ ఏళ్ళ తరబడి ప్రభుత్వానికి ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా పాత్రికేయులు పనిచేస్తూ దారిద్ర రేఖకు దిగువన కుటుంబాలను వెల్లదీస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలోనూ, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలోనూ జర్నలిస్టులదే కీలక పాత్ర అని అన్నారు. ఈ విధంగా ప్రజాసేవలో ఎందరో పాత్రికేయులు సంవత్సరాల తరబడి సేవలు అందిస్తూ ఆర్థిక ఇబ్బందులతో సతమోతమవుతున్నారని అన్నారు. సామాజి కంగా నేడు రాజకీయ పార్టీలు, గుత్తేదారులు, చాలా ఇస్తున్న ఆధిపత్యంలో ఎందరో వర్కింగ్ జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. వయసు పైబడి అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. కుటుంబ సభ్యులకు కూడ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని పరిష్కారం కోసం ప్రభుత్వాల సాయం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో జర్నలిస్టులకు వ్యవస్థలో రక్షణ కరువైందని అన్నారు. హెల్త్ కార్డులు అక్రెడేషన్ కార్డులు వెంటనే అందించాలని, అర్హులైన జర్న లిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని వర్తింప జేయాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని, మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పించాలని, ఇంకా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 24న జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాత వార్త,**



మద్యం తాగుతూ పనికి వెళ్లకుండా, మూడు రోజులుగా ఇంటికి వస్తున్న తాపీ మేస్త్రిని పని చేయకుండా మద్యం సేవించడం ఏమిటని భార్య మందలించినందుకు పురుగు మందు తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన వెంకటాపురం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. విషయం పూర్వాపరాలలోకి వెళితే చింతం. శ్రీకాంత్(24) తాపీ పనిచేస్తూ జీవనం సాగిస్తుండేవాడు.గత మూడు రోజులుగా పనికి వెళ్లకుండా మద్యం సేవిస్తూ ఇంటికి వస్తున్నాడనీ ఇదే విషయంపై తన భార్య చింతం.రమ్య మందలించినందుకు శుక్రవారం సాయంత్రం సుమారు ఏడుగంటల సమయంలో గుర్తుతెలియని పురుగుల మందు సేవించగా అతని స్నేహితుడైన పూజారి రవి గుర్తించి కుటుంబ సభ్యులకు తెలియ పరిచాడు. అక్కడి నుంచి వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున సుమారు 5:00 గంటల సమయంలో చింతం శ్రీకాంత్ మృతి చెందడం జరిగిందనీ కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ఘటనపై మృతుడి తల్లి చింతం లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**అమరావతి విద్యాలయం లో ఘనంగా స్వయం పరిపాలన**



**ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలం లోని లక్ష్మీ దేవిపేటలో అమరావతి విద్యాలయం లో విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యా యులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధ్నిచి స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. డీఈఓ గా అభిలాష్ ఎంఇఓ గా మనస్విని, ప్రధానో పాధ్యాయులు గా రమ్య , పీఈటీగా తరుణ్, రామ్ చరణ్, అటెండర్ గా రామ్ చరణ్, నితీశ్ ,సాయి చరణ్, ఉపాధ్యా యులుగా పల్లవి, అఖిల, అంజలి, కావ్య, మోహన్, వైష్ణవి, ప్రవళిక , ధరణి, వంశి , దేవాన్ష్, వేణు లు ఉపాధ్యాయులుగా వ్యవ హరించారు. ఒక్క రోజు ఉపాధ్యాయ బోధనలో ఎదుర్కొన్న అనుభవాలను తాము భవిష్యత్ లో ఏ రంగంలో రానించా లనుకున్నారో వెల్లడించారు. తర్వాత పాఠశాల ప్రధానో పాధ్యాయులు వీరగాని రాజయ్య మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిలా శ్రమించి బోధిస్తే విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ మూల రాజయ్య, వీరగాని ఆనందం, అంతటి సుమలత. ఉపాధ్యా యులు. కిరణ్ , జైపాల్, కిరణ్ , నవ్య, మోనిక, కవిత, ఇందుశ్రీ, సోని తది తరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మిర్చి రైతుకు మద్దతు ధర కల్పించాలి

**తోట.మల్లికార్జునరావు, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి.**



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాతవార్త,** వెంకటాపురం మండలంలో రైతులతో రైతు జిల్లా అధ్యక్షులుతో కలిసి ములుగు జిల్లా సీపీఐ ప్రధాన కార్యదర్శి తోట మల్లికార్జునరావు వారి సమస్యలను తెలుసుకున్నారు గత సంవత్సరం ఇదే రోజుల్లో మిర్చిమార్కెట్ వరంగల్ గుంటూరు ఖమ్మం మార్కెట్లు కొనుగోళ్ల క్వింటాకి 25 వేలనుండి రకాలనుబట్టి 30 వేల వరకు ధర రైతుకు దక్కడంతో రైతు కళ్ళలో ఆనందం కలిగిందన్నారు. అదే మార్కెట్ ఈ సంవత్సరం ఫిబ్రవరి నెల ప్రారంభం నుండి మరీ దిగజారి 9 వేల నుండి 12 వేలకు పడిపోవటం వలన రైతులు ఆందోళన చెందుతున్నారని,దిగుబడులు అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. పెట్టుబడులు ఎకరాకి 2.5 లక్షల వరకు ఖర్చులు అవుతున్నాయని చేసిన అప్పులు ఎట్లా తీర్చాలని ఆవేదన చెందుతున్నారన్నారు. వివిధ రకాల తెగుళ్లతో 10 క్వింటాళ్లకి మించి దిగుబడి రావడం లేదని,చేను కవులు,కూలీల ఖర్చులు,ఎరువులు పురుగు మందులు పెట్టుబడులు కలిసి తడిసి మోపెడతుందని ఆవేదన వ్యక్తంచేశారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రైతుల సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ప్రకటించి అదుకోవాలని డిమాండ్ చేశారు. క్వింటాలు ఒక్కంటికి 26 నుండి మిర్చి రకాలకనుగుణంగా 30 వేల రూపాయలు కొనుగోలు చేసేందుకు వ్యవసాయ మంత్రి కొనుగోలుదారులతో మాట్లాడి మద్దతుధర వచ్చే విదంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపాలన్నారు. మద్దతు ధర పెంచడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపెడితే ఆందోళనకు సిద్ధంగా ఉన్నామని,రైతులతో ఆవేదన వ్యక్తం చేశారు. రైతులే దేశానికి వెన్నెముక అనే మన నోటితో పలికే మనమే, వారి శ్రేయస్సు ను పట్టిచుకోలేదని ఆవేదన చెందారు.ఇప్పటికైనా సరైన సమయం అసన్నమైనదని ఈ సందర్భంగా రైతులను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు రైతు సమస్యలను పట్టించుకోక పోతే చూస్తూ ఊరుకోపోమని జిల్లా వ్యాప్తంగా రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం రామకృష్ణ, శ్యామల, సుబ్బారావు, గారాపు. వెంకటేశ్వర్లు, సంద్రగొండ నాగేష్ ,గగ్గురి.రవి,బొట.నాగేష్ ,గగ్గురి.శ్రీను,దర్రా.మహేష్,దర్రా.రవి,సారయ్య, బంధ, కార్తీక్, గారాపు. నరసింహులు, గౌరాపు.నాగేంద్ర ప్రసాద్ ,అంగాల.రమేష్, సంద్రగొండ.పోతురాజు, అంగాల.సారయ్య,బొట.నరసింహారావు,బొట. ప్రశాంత్, బొల్లే.జగన్, బొట.కళ్యాణ్ తదితర రైతులు పాల్గొన్నారు

## అన్నారంలో తాగునీటి ఎద్దడితో గోస,!!

**తాడ్వాయి, ,ప్రభాతవార్త(22 ఫిబ్రవరి)** మండలంలోని అన్నారంలో తాగునీటి ఎద్దడినెలకొంది. బోరుమోటరు కాలిపోయింది. నీటిసరఫరా నిలిచి పోయిందని గ్రామస్తులు తెలిపారు. వేసవి కాలం కావడంతో నీరులేక గోస పడుతున్నామని అంటున్నారు. గిరిజన సంఘం జిల్లా అద్యక్షుడు దుగ్గి చిరంజీవి అన్నారాన్ని సందర్శించారు. గ్రామస్తులంతా తాగునీటి సమస్యను చెప్పారు. ఈగ్రామంలో వేరె విధంగా తాగునీటి సరఫరాలేదన్నారు. అన్నారంలో వడ్డెరులు, గొత్తికోయ గిరిజనుల గూడెంలో సైతం తాగునీటి పరిస్తితి ఇదేవిధంగా ఉందనితెలిపారు. అదికారులు దృష్టిపెట్టక పోవడం నిర్లక్షంగా ఉందని ఆవేదని వ్యక్తంచేశారు.ఇప్పటికైన మండల అధికారులు పట్టించుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోక పోవడం ఎంతమాత్రం సమంజసమని ప్రశ్నించారు.



# కాటాపురం ఆసుపత్రికి తాగునీటి సౌకర్యం




**వైద్యాదికారి రంజిత్ కృషితో లోపల నల్లాల ఏర్పాటు,,**
**ఆర్ డబ్ల్యూ ఎస్ సాకారంతో బోర్ ఏర్పాటు,,**
**నిధులను మంజూరిచేసిన ఐటిడిఏ,.**
**హర్షంవ్యక్తం చేస్తున్న పేషంట్లు ఆసుపత్రి సిబ్బంది..**

**తాడ్వాయి ప్రభావార్త (22 ఫిబ్రవరి)** మండలంలోని కాటాపురం ఆసుపత్రిలో తాగునీటిసమస్య పరిస్కారం ఎట్టకేలకు అయింది. ఆరునెలల కాలంగా ఆసుపత్రిలో తాగునీటి ఎద్దడినెలకుంది. పేషంట్లు, సిబ్బంది దాహంతో అలమటించిపోయెది. పలుదపాలుగా మండలస్తాయి అధికారులు దృష్టికి తీసుకెల్లారు. పట్టిపట్టనట్లుగా వ్యవహరించారు. చేసెదిలేక బయట నుంచి ప్లాస్టిక్ క్యాన్లలో తెచ్చుకుని దాహంతీర్చుకునేది. ఎట్టకేలకు ఆర్,డబ్లూ ఎస్ ఏ ఈ నవీన్ అసుపత్రిని సందర్సించి బోర్ వేయించారు. దీంతో ఓ సమస్య పరిస్కారం అయింది ఆ ఏ ఈ కికృతజ్ఞతలు తెలిపారు. ఆతర్వాత ఆసుపత్రి వైద్యాదికారి రంజిత్ కృషితో ఆరోగ్యకేంద్రంలో ప్రతీగదికి నల్లాలను ఏర్పాటు చేయించారు. సొంతకష్టార్జితం, సేవలను అందించి పనులు పూర్తిచేయించారు. ఐటిడీ ఏ కార్యాలయం నుంచి నిధులు మంజూరి చేశారు. ఈక్రమంలో ఆసుపత్రికీ వైద్యానికి వచ్చిన పేషెంట్లకు,సిబ్బందికి ఆసుపత్రిలో ఏగదికి వెల్లినా నీటీసౌకర్యం కలిగింది. వైద్యాదికారి కృషితో నీళ్ల ఏర్పాటు అయింది. అదేవిదంగా ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ సాయం వలనబోరు పడిందని కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది స్టాప్ నర్సు, హెల్త్అస్టెంట్లు ముత్తయ్య, అనిల్, పార్మసిస్టు అటేండర్ తదితరులు. పేషంట్లు తాగునీటికోసం గో!! పేషంట్లు చాలాకాలం దాహంతో ఇబ్బందులు పడ్డారు. పట్టించుకునే నాధుడే కరువైనాడు. వార్తదినపత్రికలో వారంపాటు వరుసకథనాలు ప్రచురితం అయ్యాయి.స్పందించిన జిల్లాకలెక్టర్ దివాకర్ టి ఎస్ ,ఒకవైపు ఐటిడీఏ కు ,మరొక వైపున ఆర్ డబ్ల్యూ ,ఎస్ అదికారులను ఆదేశించారు. దీంతో అధికారులు కదిలారు. ఆర్ డబ్ల్యూ ,ఎస్ ,ఏ ఈ వచ్చిబోరు వేయించి వెల్లారు. ఐటిడిఏ అధికారులు నిదులను నల్లాలకు ఏర్పాటుచేశారు. వైద్యాదికారి ప్రత్యేకంగ నల్లాలు పనులుచేయించి తాగూనీటి సౌకర్యం కల్పించారు. వందలాదిమందిపేషంట్లకు సౌకర్యం!! టాపురం చుట్టుపక్కల గల ఎనిమిది గ్రామాల గ్రామపంచాయితీల ప్రజలు వైద్యం కోసం ఈఆసుపత్రికే వస్తారు.వందలాదిమందికి ప్రతీరోజు వైద్యంచేస్తారు. ఆసుపత్రిలో వివిధవ్యాదిలతో వచ్చిన పేషంట్లకు రిస్కుపడకుండా వైద్యం చేయడం అదృష్టం కలిగింది. ఏనాటి రుణమో కాని ఈ ఆసుపత్రిలో వైద్యంచేసి వందలాది మంది ప్రజల ప్రాణాలను కాపాడారు. ఇదొక్కటె ఆరోగ్యకేంద్రం అయి

# దారి దోపిడి దొంగల వలెనె వసూళ్లదందా..?

**అటవీశాఖ పాస్టాక్ లపేరుతో వసూళ్లు**
**అడిగేవారు లేరని అడ్డదారుల్లో పకడ్బందీగ అడగటం,**
**పస్రా,మొండ్యాలతోగు,,ఏటూరునాగ నాగా రం లో చెక్ పోస్ట్ లు,**
**, కారుకు100 భైకైతె50 ఫోరువిల్లర్,గూడ్స్ అయితె 200 లు ఇవ్వాల్సిందే,**
**ఇదేమిటని ప్రశ్నిస్తే ప్రభుత్వమె అడగమందనె హూఖూం..**
**లబో,దిబో మంటున్న వాహన దారులు..**

తాడ్వాయిప్రభాతవార్త(22ఫిబ్రవరి) అటవీశాఖ కొత్తరకం ట్రెండుతో వసూళ్లకు దిగిందనే ఆరోపనలు వస్తున్నాయి. ఇసుకలారీల వద్దవసూళ్లు ఒకవైపుగా నడుస్తున్నాయి. మరొకవైపున పాస్టాక్ చెక్ పోస్టులని మూడు చెక్ పోస్టులను రెండురోజుల కిందట ఏర్పాటు చేయించారు.పస్రా,నుంచి ఏటూరునాగారం దాక మూడింటిని పెట్టించి వసూళ్లకు దిగారు. ఇందులో నలుగురు ఉంటున్నారు వానాలు రాగానె చెక్ పోస్టు ఏతాన్ని మీటర్ ఎత్తుకు వంచడం భైకులు కూడతప్పించుకుని వెల్లకుండా ,కారుకు100 రూపాయలు,, భైకైతె50 లు,,పోర్ విల్లర్ ,గూడ్స్ అయితె రూ,200 ఖచ్చితంగా ఇవ్వాల్సిందే, లేకుంటె యాతం కర్ర పైకెత్తేది లేదు. పక్కకు పెట్టడమే, కొత్తగా ఏర్పాటు చేసిన పాస్టాక్ చెక్ పోస్టులవద్ద అటవీశాఖ అధికారులు రుసూం లపేరుతో దారిదోపిడి దొంగల వలెనె ప్రవర్తించుతున్నారనె ఆరోపిస్తున్నారు. వాహనదారులు లబో,దిబోమని మొత్తు కుంటున్నారు.హమంగపేటనుంచి పస్రాదాక ఈహైవే రోడ్డుపైవాహనాల రకపోకల రద్దీబాగా ఉంటుంది. వరంగల్ మార్కెట్ కువెల్లె గూడ్స్ వాహనాలు కూరగాయల వాహనదారులు, మొక్కజొన్న, పత్తి, మిర్చీ లోడులతో మార్కేటుకు వెల్లె బొలోరా వాహనాలు వెల్లుతున్నాయి. వీటిని చెక్ పోస్టులవద్ద ఆపి ఖారాఖండిగా వసూళ్లు చేస్తున్నారు.వసూళ్లు ఇంతదారుణంగా ఉంటాయా అనిప్రయాణికిలు ఆరోపిస్తున్నారు.అందినకాడికి దంచుదామనే వధంగా పాస్టాక్ చెక్ పోస్టులు నడుస్తున్నాయనె ఆరోపనలు వస్తున్నాయి. ఏడాదికాలంగ ఇసుకలారిల వద్దనె వసూలు చేస్తున్నారు. ఇదేమిటని యజమానూలు అడిగితె అటవంతా చెత్తా,చెదారం పఢేసి పర్యాకులు వెల్లుతున్నాను. ఆపారిశుద్యాన్ని తొలగించుటకు కూలీలను ఏర్పాటు చేయాలంటె డబ్బులు కావాలి.అందుకోసం ఇసుకలారీల వద్దరుసూం వసూలని జిల్లా డి ఎఫ్ ఓ ఆదేశాలని, మండల రేంజర్లు, చెక్ పోస్టుసిబ్బంది అ అన్నారు. ప్రతీరోజు లక్షదాక వసూలుచేస్తున్నారు. ఎక్కడ పారిశుద్య పనులుచేపట్టలేదు .ఇదేక్కడివసూళ్ల దందాఅని అడిగేనాదుడే కరువైనారు. ఇప్పుడేమో కొత్తరకం వచ్చింది. ప్రయాణికులను దోచుకుని పీడించుకోవడమె అటవీశాఖ వంతుగా మారిందా?అనిప్రశ్నిస్తున్నారు.

# దొంగతనం కేసును చెందించిన పోలీసులు

**మహబూబాబాద్,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త :**

ఈ నెల 5న పట్టణం లోని పరకాల సుశీల ఇంట్లో జరిగిన దొంగతనం కేసును పోలీస్ లు చెదించి శనివారం నిందితులను అదుపులోకి తీసుకున్నారు. దీఌశి తిరుపతి రావు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 5న తన ఇంట్లో దొంగతనం జరిగిందని పరకాల సుశీల పోలీస్ లకు పిర్యాదు చేయగా టౌన్ ఇన్స్పెక్టర్ పెండ్యాల దేవేందర్ కేసు నమోదు చేసుకొని విచారించాగా ఆ ఇంట్లో పనిచేస్తున్న బానోత్ సుగుణ అప్పటి నుండి పనికి రాకపోవడం తో అనుమానం వచ్చి ఆమెను విచారించగ దొంగతనం చేసినట్లు ఒప్పుకుందని తెలిపారు. సుగుణ పనికి వస్తున్న క్రమం లో ఆటో డ్రైవర్ తో పరిచయం కావడం తో తాను పనిచేస్తున్న ఓనర్ సుశీల ఇంట్లో బంగారు నగలను బీరువా లో దాస్తుండగా చూసి ఆటో డ్రైవర్ కు చెప్పగా ఇద్దరు కలసి నగలను దొంగలించి చేపల మార్కెట్ వద్ద బంగారం కరుగాపొసే జాజురియా సంతోష్ కి ఇవ్వగ అతను తన బావ ఠాకూర్ శంకర్ సింగ్ తో కలసి ఆడనియా సంతోష్ అనే అతనికి 5,10,000/ రూపాయలకు విక్రయించి దాంట్లో కొంత కమిషన్ తీసుకోని 4,20,000/లను సుగుణ, నవీన్ లకు ఇచ్చారు. నవీన్ కొత్త ఆటో కొనడానికి తన డబ్బులను గుమ్మడూర్ కి చెందిన శివమని వద్ద దాచిపెట్టగా అతను ఆ డబ్బులను వాడుకున్నాడు. దింతో ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకోని వారి నుండి బంగారం ను, నగదు ని స్వాదినం చేసుకున్నామని వీటి మొత్తం విలువ 3,90,000/ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భం గా దీఌశి తిరుపతి రావు పర్యవేక్షణ లో నిందితులను పట్టుకున్న టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్, క్రైమ్ ఎస్సై వెంకటేశ్వర్లు, క్రైమ్ సిబ్బంది ని జిల్లా ఌశి సుధీర్ రాంనాధ్ కేకన్ అభినందించారు.






# ఏటూర్‌నాగారం వార్త

## వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు.**







**ఏటూరునాగారం రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రొయ్యూరును అకస్మికతనికి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకై, రోజూ వస్తున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకుని, ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వల గదిని, ల్యాబ్ టెక్నీషియన్ రూమును, రిజిస్టర్ లను పరిశీలించారు. అటు తర్వాత సిబ్బందితో మాట్లాడుతూ, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి, ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలనీ, లేనియెడల శాఖ పరమైన కఠిన చర్యలు ఉంటాయని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ చంద్రకాంత్, స్టాఫ్ నర్స్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే గురుకుల కామన్ ప్రవేశ పరీక్ష

**వాజేడు లో పరీక్ష కేంద్రం ..**
**హాజరుకానున్న 175 మంది విద్యార్థులు**



**వాజేడు ప్రభాత వార్త** తెలంగాణ గురుకుల కామన్ ప్రవేశ పరీక్ష ఆదివారం ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని వెంకటాపూర్ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల నందు జరగనున్నాయి. ఐదవ తరగతి నుండి 9 వ తరగతి లో తెలంగాణ లోని ట్రైబల్, సాంఘిక, మైనారిటీ గురుకులాల్లో ప్రవేశానికి కామన్ ఎంట్రెన్స్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల వెంకటాపూర్ (వాజేడు ) ప్రిన్సిపాల్, పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్ కె. బి కిరణ్మయి తెలిపారు. ఇక్కడ 175 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని ఆమె తెలిపారు. విద్యార్థులు ఉదయం 10 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని 11 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని తెలిపారు. విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్ తో పాటు బ్లూ బాల్ పాయింట్ పెన్నులు,పరీక్ష ప్యాడ్ తెచ్చుకోవాలన్నారు.

## ఎం ఎల్ సి ఎన్నికల ప్రచారం

**చిట్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

నల్గొండ. ఖమ్మం, వరంగల్ టీచర్ ఎం ఎల్ సి ఎన్నికల ప్రచారాన్ని బిజెపి నాయకులు చిట్యాల లో నిర్వహించారు. ముఖ్య అతిది గా ఎన్నికల నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జి, సరూరునగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, నకిరేకంటి మొగులయ్యలు పార్టీ అభ్యర్థి పులి సర్వతమ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిచాలని టీచర్లను కోరారు. ఈ కార్యక్రమం లో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, బూత్ కన్వినర్ చికిలంమెట్ల అశోక్, కోఆర్డినేటర్ మాస శ్రీనివాస్, కూరెళ్ల శ్రీను, నాయకులు పల్లె వెంకన్న, బానుక ఉదయ్, ఖమ్మం పాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి సరోత్తం రెడ్డిని గెలిపించాలి.

శాయంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:
టీచర్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి సరోత్తం రెడ్డిని గెలిపించాలని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరిగే వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థిని



గెలిపించాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులే తెలంగాణ మార్గదర్శకులు.ఉపాధ్యాయులు ఉన్నత విద్యావంతులు సమాజంపై ప్రభావం చూపే ప్రభావశీలురు. ప్రజాస్వామిక విలువలు పరిరక్షకులు. ధర్మబద్ధమైన సమ్మిళిత సమాజానికి మార్గదర్శకులు. త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ ఆలోచన తెలంగాణ గమనాన్ని నిర్దేశిస్తుంది. ఉపాధ్యాయుల సమస్యలపై సమగ్ర అవగాహన పరిష్కారం పై చిత్తశుద్ధి ఉన్న నాయకుడ భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ ఎమ్మెల్సీగా (టిపియుఎస్) మద్దతుతో పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి శాసనమండలిలో ఉపాధ్యాయుల గొంతు కవుతారు. నిత్యం టీచర్ల గళం వినిపించే బిజెపి అభ్యర్థిగా పోటీలో ఉన్నారని, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేందుకు ఫిబ్రవరి 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ అమూల్యమైన మీ మొదటి ప్రాధాన్యత ఓటుతో బిజెపి అభ్యర్థి పులి సరోత్తంరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా కౌన్సిల్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి లడే శివ, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, భూత్ అధ్యక్షులు కోమటి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థుల వీల్ చైర్లు ఏర్పాటు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :
కాకతీయ విశ్వవిద్యాలయ దివ్యాంగ విద్యార్థుల సౌకర్యార్థం వీల్‌చైర్‌లు ఏర్పాటు చేసినట్టు, విశ్వవిద్యాలయ డిఫరెంట్లి ఎబులేడ్ పర్సన్స్ సెల్ సంచాలకులు డాక్టర్ ఎ.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా ప్రభుత్వ విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్‌వారి సౌజన్యంతో కేయూకు 8వీల్ చైర్స్ అందినట్టు, వీటిని న్యాయకళాశాల, కేంద్ర గ్రంథాలయం, పరిక్షల విభాగం, మహిళా వసతి గృహం, పరిపాలన భవనం, హ్యుమానిటీస్ బిల్డింగ్‌లలో వీటిని వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం చేతుల మీదుగా అందించినట్టు, పరీక్షల విభాగానికి ఆచార్య రాజేందర్ కట్ల, కేంద్ర గ్రంథాలయానికి ఆచార్య సి.జే.శ్రీలత, పరిపాలన భవనం లో సెక్యూరిటీ సిబ్బందికి, న్యాయ కళాశాలల లో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుదర్శన్, హ్యుమానిటీస్ బిల్డింగ్‌లో ఆచార్య పి.శ్రీనివాస రావు కు అందచేసినట్టు తెలిపారు, డాక్టర్ రాజు కృషిని వైస్ ఛాన్సలర్ అబినందించారు. మరిన్ని సౌకర్యలకోసం సంబందిత ఆఫీస్ లకు ప్రతిపాదనలు కుడా చేసినట్టు డాక్టర్ రాజు తెలిపారు.



## ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి పరిశోధనకు పేటెంట్లు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :
కేయూ జంతుశాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి పర్యవేక్షణలో పూర్తిచేసిన ఇద్దరు పీహెచ్.డి. పరిశోధకుల పరిశోధనలకు భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయం నుండి పేటెంట్ మంజూరైంది. డా.లూనావత్ వెంకన్న పరిశోధనకు పేటెంట్ ప్రొ.ఇస్తారి మార్గదర్శకత్వంలో డా. లూనావత్ వెంకన్న పీహెచ్.డి. పూర్తిచేయగా, అనంతరం ఆయన అదే మార్గదర్శకత్వంలో పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ (పీడీఎఫ్) కూడా పూర్తి చేశారు. ఔషధ మొక్కలనుండి తయారు చేసిన



రసాయనాల బయోలాజికల్ యాక్టివిటీపై డా.వెంకన్న చేసిన పరిశోధనకు సంబంధించి 2023 ఏప్రిల్‌లో భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయానికి దరఖాస్తు పంపినట్లు ప్రొ. ఇస్తారి తెలిపారు. తాజా సమాచారం ప్రకారం, ఈనెల 20న ఈ పరిశోధనకు పేటెంట్ మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. శ్వేతార్క రసాయనానికి పేటెంట్ ఇచ్చారు. ఇక ప్రొ. ఇస్తారి పర్యవేక్షణలో ప్రస్తుతం పీహెచ్.డి. చేస్తున్న బూర్గుల కవిత చేసిన పరిశోధనకు కూడా పేటెంట్ లభించింది. కెలొట్రోపిస్ ప్రోసీరా (శ్వేతార్క) మొక్క వేళ్ళ నుండి పొందిన రసాయనాన్ని మోడిఫై చేసి దాని బయోలాజికల్ యాక్టివిటీని పెంచే అంశంపై ఈ పరిశోధన కొనసాగింది. 2024లో దీనికి సంబంధించిన పూర్తి సమాచారం భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయానికి సమర్పించగా, ఈ నెల 21న ఈ పరిశోధనకు కూడా పేటెంట్ మంజూరైనట్లు ప్రొ.ఇస్తారి తెలిపారు. పేటెంట్ గ్రహీత లఈ రెండు పరిశోధనలకు పేటెంట్ మంజూరుకావడంతో, ప్రొ.మామిడాల ఇస్తారి, డా.లూనావత్ వెంకన్న, బూర్గుల కవితలుకు సంబంధించిన పేటెంట్ సర్టిఫికెట్లను కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొ. ప్రతాప్ రెడ్డి అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొ.రామచంద్రం, యూజీసీ కోఆర్డినేటర్ ప్రొ. మల్లికార్జున్ రెడ్డి, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ. సుంకరి జ్యోతి తదితరులు పాల్గొని పరిశోధకులకు అభినందనలు తెలియజేశారు.

## సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### -బీసీజాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :
బీసీలలో అత్యంత వెనుకబడిన వర్గాలైన సంచార జాతుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బీసీజాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు లేఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ బిసిల సంక్షేమానికి బీసీ కార్పొరేషన్ ఎంబిసిల సంక్షేమానికి ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విధంగానే సంచార జాతుల సంక్షేమానికి కూడా సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. బడ్జెట్‌లో బీసీలసంక్షేమానికి నామమాత్రంగా నిధులు కేటాయిస్తున్నా ఆ కేటాయించిన నిధులు సంచార జాతులకి ఒక్క పైసా కూడా చేరటంలేదు కాబట్టి సంచార జాతులకి జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దటానికి సంచార జాతులకు కూడా ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అభిప్రాయం వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క ప్రభుత్వం సంచార జాతుల పక్షాన ఏఒక్క నిర్ణయాత్మక చర్య చేపట్టలేదు నిర్ణయం తీసుకోలేదు కాబట్టి సంచార జాతులకి న్యాయం చేసే విధంగా రాబోయే బడ్జెట్ లో సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు రమేష్ వినయ్ చారి శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎంబీఏ మొదటి సెమిస్టర్ పరీక్షల టైంటేబుల్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :
కాకతీయ విశ్వవిద్యాలయ ఎం.బి.ఎ. మొదటి సెమిస్టర్ పరిక్షల రివైజ్డ్ పరిక్షా టైం టైం టేబుల్ ను పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరిక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ అసిం ఇక్బాల్ ప్రకటించారు, మొదటి పేపర్ మార్చి4వ తేదిన, రెండవ పేపర్ 6వ తేదిన, మూడవపేపర్ మార్చి11 వతేదిన, నాల్గవ పేపర్ మార్చి 13వ తేదిన, ఐదవ పేపర్ మార్చి17వ తేదిన, ఆరవ పేపర్ మార్చి19వ తేదిన, ఏడవ పేపర్ మార్చి21వ తేదిన మధ్యహ్నం 2గంటల నుంచి 5గంటల మధ్య జరుగుతాయని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చు వారు పేర్కొన్నారు.

– కేయూ పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షల టైంటేబుల్..:

కాకతీయ విశ్వవిద్యాలయ పి.జి. మొదటి సెమిస్టర్ పరిక్షల రివైజ్డ్ పరిక్షా టైం టేబుల్ ను పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరిక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య ప్రకటించారు – మొదటి పేపర్ మార్చి3వ తేదిన, రెండవ పేపర్ మార్చి 5వ తేదిన, మూడవ పేపర్ మార్చి7వ తేదిన, నాల్గవ పేపర్ మార్చి10వ తేదిన, ఐదవ పేపర్ మార్చి 12వ తేదిన, అరవ పేపర్ మార్చి15వ తేదిన మధ్యహ్నం 2గంటల నుంచి 5గంటల మధ్య జరుగుతాయి అని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చు వారు పేర్కొన్నారు.

## తలనీలాల చోరిలో నిందితులను గుర్తించాలి

పర్వతగిరి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
తలనీలాల చోరిలో నిందితులను గుర్తించి కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి టెండర్ లేకుండా అమ్మిన కొన్న వారిని గుర్తించి జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తల నీలాల కుంభకోణంపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన ఎంతటి వారిపైనైనా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయకపోతే అన్ని ప్రజా సంఘాల, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఇట్టి విషయంలపై ప్రజావాణిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

పర్వతగిరి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
మండల కేంద్రంలోని జడ్పిహెచ్‌ఎస్ పర్వతగిరి పాఠశాలలో శనివారం స్వయంపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా మాలోతు యాకుబ్, డీఈవోగా మాడుగుల అభిరామ్, ఆర్‌జెడిగా టి.ఆశ్రిత్‌లు వ్యవహరించగా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహరించి చక్కటి ప్రదర్శన చేశారు. అనంతరం విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కే.శ్రీధర్, న్యాయనిర్ణేతులగా ఏ.మనోహర్, టి.శాన్తికిరణ్, వి.పరశురాములు, రాధా, కృష్ణకుమారి, డి.రవికుమార్, వెంకన్న, రేఖ, రమేష్‌బాబు, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



# మహా శివరాత్రి, రంజాన్ పండుగ ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

**వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాట్ల పై సమీ**

**వేసవి లో నీటి సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు...**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

మహా శివరాత్రి పవిత్ర రంజాన్ పండుగల ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మహా శివరాత్రి రంజాన్ పండుగల నేపథ్యం లో చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులతో నిర్వహించిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భం గా బల్దియా పరిధి వరంగల్ నగర పరిధి లో 30 ఆలయాలు హన్మకొండ పరిధి లో 45 ఆలయాల్లో ఎలక్ట్రికల్ విభాగ అధికారులు లైటింగ్ ఏర్పాట్లు శానిటేషన్ అధికారులు ఆలయ ఆవరణలు పరిశుభ్రం గా ఉంచడం తో పాటు డస్ట్ బిన్ ల ఏర్పాటు ఉండాలని భక్తుల సౌకర్యార్థం మంచి నీటి ఏర్పాట్లు చేయాలని అంతే కాకుండా ఆలయ పరిసరాలలో ఫాగింగ్ చేయించాలని రంజాన్ పవిత్ర ఉపవాస దీక్షలు మార్చి 2 నుండి ఏప్రిల్ 2 వరకు కొనసాగే అవకాశం ఉన్నందున వరంగల్ పరిధి లో 55 మసీదుల్లో హన్మకొండ పరిధి లో 55 మసీదుల్లో ఎలక్ట్రికల్ విభాగం వారు సీరియల్ బల్బు లతో అందం గా అలంకరించాలని జిల్లా కలెక్టర్ సూచించినట్లు వక్ఫ్ బోర్డు నుండి తగు ఏర్పాట్లు చేసేలా చూడాని మసీదుల్లో శానిటేషన్ తో పాటు ఫాగింగ్ చేపట్టేలా చూడాలని షబ్ ఏ బరాత్ పండుగ సందర్భం గా అన్ని ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భం గా కమిషనర్ అధికారులకు సూచించారు. వేసవి కాలం నేపథ్యం లో నీటిసరఫరా తీరు పై సమీక్షా.... వేసవి కాలం నేపథ్యం లో బల్దియా వ్యాప్తం గా నీటి ఎద్దడి తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అన్నారు. నగర వ్యాప్తం గా ఉన్న ఫిల్టర్ బెడ్ లలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వడ్డేపల్లి కే యు సి ఫిల్టర్ బెడ్ ల యందు పంపు సెట్లు ఏర్పాటు చేయాలని నీటి సరఫరా తీరు పై వర్క్ ఇన్స్పెక్టర్ లు ఏ ఈ లు క్షేత్ర స్థాయి లో రెగ్యులర్ గా పర్యవేక్షణ జరపాలని తక్షణ అవసరాలకోసం రోజు వారీ లేబర్ లను ఏర్పాటు చేసుకోవాలని నీటి సరఫరా జరుగుతున్న బావు ల్లో బ్లీచింగ్ పౌడర్ వేయాలని పనిచేయని బోర్ వెల్స్ చేతి పంపులకు వెంటనే మరమ్మత్తులకు చేయించాలని నగర పరిధి లో నీటి సరఫరా జరగని ప్రాంతాల్లో 24 వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని నగరం లో 85 ప్రాంతాల్లో రోజువారీ నీటి సరఫరా 15 ప్రాంతాల్లో రోజు విడిచి రోజు నీటి సరఫరా జరగాలని నీటి సరఫరా కు సంబంధించి చిన్న చిన్న మరమత్తులు ఉంటే పూర్తి చేసి నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడాలని ఎస్ ఈ సంబంధిత అధికారులతో నీటి సరఫరా తీరు పై రోజు సమీక్షించాలని వేసవి కాలం నేపథ్యం లో నగర అవసరాలకు సరిపడే నీటి నిల్వలు ధర్మసాగర్ లో అందుబాటు లో ఉన్నాయని నీటి సరఫరా లో ఏమైనా సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నెం: 9701999645, 7207908583 వాట్స్ ఆప్ నం:9701999676 లలో సంప్రదించాలని కమిషనర్ నగర వాసులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర బయాలజిస్ట్ మాధవరెడ్డి ఎంహెచ్ఓ డా. రాజేష్ ఈ ఈ లు మహేందర్ శ్రీనివాస్ సంతోష్ బాబు డి ఈ లు రంగారావు రాజ్ కుమార్ రవి కిరణ్ సానిటరీ సూపర్వైజర్లు భాస్కర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసిన గుండు సుధారాణి

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం హైదరాబాదులోని ప్రజా భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ నాయకులతో



ఏర్పాటుచేసిన సమావేశంలో గ్రేటర్ వరంగల్ నగర మేయర్, మాజీ రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి గుండు సుధారాణి పాల్గొన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కులగనన సర్వేను నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీమతి గుండు సుధారాణి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాన్ని అందించి ధన్యవాదాలు తెలియజేసినారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు మరియు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు అవగాహన

*నడికూడ, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త :*

నడికూడ మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు వంద శాతం ఉత్తీర్ణత సాధన, వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సును మండల విద్యాశాఖ అధికారి హనుమంత్ రావు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల ఆర్డీవో నారాయణ నడికుడ తహసిల్దార్ నాగరాజు మరియు ఎంపీడీవో వ్యవసాయ శాఖ అధికారులు, విషయ నిపుణులుగా సబ్జెక్టు టీచర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 80 మంది విద్యార్థులు పాల్గొన్నట్టుగా వారు తెలిపారు. ఇటువంటి అవగాహన సదస్సు వలన విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగవుతుందని ఆర్డీవో అన్నారు. ఇందులో భాగంగా నడికూడా ఎమ్మార్వో నాగరాజు పరీక్షలు పూర్తయ్యే వరకు టీవీలకు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.




# వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలిడాక్టర్ రిషి

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రిషిత వారి సిబ్బందితో కలిసి శనివారం మండల కేంద్రంలో గల మైనారిటీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బాలికల వసతి గృహంలోని బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థులతో డాక్టర్ రిషిత మాట్లాడుతూ.. పరీక్షల సమయంలో మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలని, ఆందోళనకు గురికావద్దని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పోషకాహార ప్రాముఖ్యతపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందిలు, ఆరోగ్య కార్యకర్తలు అనురాధ, సప్న మరియు ఆశాలు పాల్గొన్నారు.






# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**తెల్లారితే పెళ్లి భాజా మోగాల్సిన ఇంట్లో విషాద ఛాయలు**

**కన్నీరు మున్నీరైన తల్లిదండ్రులు, చెల్లెలు**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ఆ ఇంట్లో తెల్లవారితే పెళ్లి ఇంట్లో పెళ్లి కల లాడుతుంది..ఎంతో ఆనంద ఉత్సవాలతో కుటుంబ సభ్యులందరూ వైభవంగా వివాహ వేడుకల పనులలో నిమగ్నమై ఉన్నారు. తెల్లవారితే పెండ్లి భాజా మోగాల్సిన ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి. నగరంలోని ఉర్సు ప్రాంతానికి చెందిన ఎర్ర అఖిల్ తన చెల్లెలి వివాహం ఆదివారం జరగాల్సి ఉండగా చెల్లెలి వివాహ శుభలేఖలు బంధువులు ,మిత్రులు ఇండ్లలో పంచి వస్తున్న క్రమంలో ఆక్సిడెంట్ కాగా అఖిల్ తో పాటు మిత్రుడు చైతన్య మృతి చెందారు. దీంతో వరంగల్, ఉరుసు కరీమాబాద్ లో విషాదఛాయలు అలుముకున్నాయ. ఇద్దరి ప్రాణాలతో పాటు ఒక పెళ్లి ఆగిపోయిన ఘటన చోటుచేసుకుంది వరంగల్ నగరంలోని కరీమాబాద్ కి చెందిన ఎర్ర కృష్ణ ఉమా దంపతుల కుమారుడు ఎర్ర అఖిల్ అనే యువకుడు తన చెల్లి పెళ్లి కార్డులను ఫ్రెండ్స్ కి పంచి వస్తున్న క్రమంలో శుక్రవారం రాత్రి కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఓఆర్ఆర్ వద్ద యాక్సిడెంట్ కి గురయ్యారు. అఖిల్ తో పాటు అతని మిత్రుడు చైతన్య కూడా ఈ ప్రమాదంలో అక్కడికక్కడే చనిపోయాడు . దీంతో వరంగల్ ఎంజీఎం మార్చురీ వద్ద అఖిల్,చైతన్య తల్లిదండ్రులు బంధువుల రోధనలు , ప్రతి ఒక్కరిని కన్నీరు పెట్టించింది. తెల్లారితే చెల్లెలి పెళ్లి ఇంతలోనే అన్న మరణ వార్త విన్న చెల్లెలు రోధనలతో ఏడుస్తున్న తీరు ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించాయి. ఈ ప్రమాదానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని తల్లిదండ్రులు , కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

# జిల్లా కలెక్టర్ సందర్శించినా ఫలితం శూన్యం.

**అస్తవ్యస్తంగా మారిన అంగన్వాడి సెంటర్లు**

**ధర్మసమాజ్ పార్టీ మండల కార్యదర్శి తిరుపతి**

*నడికూడ, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త :*

నడికుడ మండలం కంటాత్మకూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు అస్తవ్యస్తంగా మారాయని జిల్లా కలెక్టర్లు పలుమార్లు సందర్శించినా ఎలాంటి మార్పు లేదని ధర్మసమాజ్ పార్టీ మండల కార్యదర్శి బుస్స తిరుపతి ఆరోపించారు.శనివారం గ్రామంలోని అయన అంగన్వాడి సెంటర్లను సందర్శించి మూడు సెంటర్లు కలిపి ఒకే గదిలో నడపడం జరుగుతుందన్నారు.ఒక బిల్డింగులో పై కప్పు పెచ్చులు ఊడుతూ కింద బండలు పగిలి ఉండడం వలన పిల్లలు సెంటర్ కు రాలేకపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అంగన్వాడి సెంటర్ల సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రత్నాకర్, తిరుపతి,సూర్యం పాల్గొన్నారు



# దివ్యాంగులకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం

# జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

*ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

వరంగల్ కలెక్టరేట్ :దివ్యాంగులకు ప్రతినెల నాల్గవ శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా వెల్లడించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి దివ్యాంగులు, వయోవృద్ధుల నుండి వినతులు స్వీకరించి సంభందిత అధికారులకు మానవతా దృక్పథంతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. నేటి ప్రజావాణిలో దివ్యాంగులు, వయోవృద్ధుల నుండి వినతులు స్వీకరించిన (13) దరకాస్తుల్లో. డిఎస్సిడిఓ కు సంబందించి 7, జిల్లా సంక్షేమ శాఖ 5, జిల్లా పరిషత్తు కు సంబంధించిన 01 ఉన్నాయి. ఈ గ్రీవెన్స్ లో డిఆర్డీఓ కౌసల్యాదేవి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, దివ్యాంగులు, వయోవృద్ధుల తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుప్రజల అభివృద్ధి కోరుకునే పార్టీ టీడీపీ

### -టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రామిని హరీష్

*జనగామ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :*

తెలుగుదేశంపార్టీ తెలుగు ప్రజల అభివృద్ధిని కోరుకునే పార్టీ అని, టీఆర్ఎస్‌పార్టీని బీఆర్ఎస్‌పార్టీగా మార్చి తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతీశారని టీడీపీ జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి రామిని హరీష్ అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని సూర్యాపేట రోడ్డులోని జిల్లా టీడీపీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ ఇన్‌చార్జి రామిని హరీష్



ఆధ్వర్యంలో టీడీపీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా హరీష్ మాట్లాడుతూ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి మాట్లాడిన మాటలు తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారనానరు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మీ పార్టీని తన్ని తరిమేశారని, అయినా మీ అహంకారపూరితంగా మాట్లాడటం సరికాదని, మాటలు వెనక్కితీసుకోవాలన్నారు. బీఆర్ఎస్‌పార్టీ ప్లీనరీ సమావేశంలో టీడీపీ పార్టీ, చంద్రబాబుకోసం మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవాచేశారు. మరొకసారి టీడీపీ గురించి గానీ, చంద్రబాబుగురించి మాట్లాడితే మీ ఇండ్లముందు ధర్నాచేస్తామని హెచ్చరించారు. తెలుగుదేశంపార్టీ తెలుగు ప్రజల అభివృద్ధిని కోరుకునే పార్టీ అని, టీఆర్ఎస్‌పార్టీని బీఆర్ఎస్‌పార్టీగా మార్చి తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతీసినపార్టీ మీ పార్టీ అని విమర్శించారు. సమావేశంలో టీడీపీ జనగామ పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి జేరిపోతుల కుమార్, కార్యదర్శి తాళ్లపల్లి ఎల్లేశ్, మైనార్టీ నాయకులు ఇక్బాల్, దేవునూరి సంపత్, గుగులోతు కనకరాజు, తేజావత్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలు ఒకఅడుగుముందుకు రెండడుగులు వెనక్కి

### - రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వాస్తవమే..!

### -సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు

*జనగామ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారెంటీలు, ఇతర హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం జనగామ సిపిఐ కార్యాలయం గబ్బెట్ట గోపాల్‌రెడ్డి భవన్‌లో కావటి యాదగిరి అధ్యక్షతన జరిగిన సిపిఐ జిల్లా సమితి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారెంటీలు, ఇతరహామీల విషయం ఒక్కఅడుగు ముందుకు రెండుఅడుగులు వెనుకకు అన్నరీతిలో అమలవుతున్నాయని అన్నారు. తక్షణం అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందించాలని, పంటల బీమాపథకం, కొత్తరేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్లస్థలాలు, పించన్ల పెంపు లాంటి హామీల అమలుకు తక్షణం పూనుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ, హామీల అమలు ఇలానే కొనసాగిస్తే ప్రజల్లో వ్యతిరేకత వచ్చే పరిస్థితి ఉన్నదని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో మహిళలకు ఉచితబస్సు హామీ సక్రమంగా కొనసాగుతున్నదని హర్షంవ్యక్తం చేశారు. అయితే ఆరోగ్యశ్రీ రూ.10లక్షలకు పెంచుతూ చేసిన హామీ, ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్న నేపథ్యంలో ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదన్నారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ.500లకు గ్యాస్ సిలిండర్ హామీలు కొంతవరకు అమలవుతున్నా, పేదలందరికీ రేషన్ కార్డులు లేకపోవడం, పలుసాంకేతిక కారణాల నేపథ్యంలో ఈహామీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడంలేదన్నారు. జనగామ జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు సిపిఐ సత్తా చాటాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, నాయకులు చొప్పరి సోమయ్య, రావుల సదానందం, చామకుర యాకూబ్,జువారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

*నర్మెట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :*

మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని జిల్లా మహిళా సాధికారతతో కేంద్రం మిషన్ కోఆర్డినేటర్ శారద అన్నారు. బేటి బచావో బేటి పడావో ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లాలో 10వేల




మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మండలకేంద్రమైన ప్రభుత్వ జూనియరకళాశాలలో శనివారం మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రమాదేవి సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్టులు పవిత్ర, హేమలత, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్పెషల్‌డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*నర్మెట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :*

ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ప్రాథమికకేంద్రంతో పాటు ఆయా సబ్



సెంటర్లలో ఏర్పాటుచేసిన ఎన్‌సిడి స్క్రీనింగ్ స్పెషల్ డ్రైవ్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్‌కిరణ్ అన్నారు. ఈనెల 21నుండి మార్చి 31వరకు మండలంలో నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సునీత బుడ్డ శ్రీలత తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు రైలుకిందపడి వ్యక్తి మృతి

*జనగామ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :*

జనగామ రైల్వేస్టేషన్‌లో ప్రమాదవశాత్తు రైలుకిందపడి వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం నెలకొంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ జిల్లాకేంద్రానికి చెందిన ఏదుల దుర్గేష్‌గా గుర్తించారు. మృతుడు దుర్గేష్ హైదరాబాద్‌లోని రైలునిలయంలో రైల్వే ఉద్యోగిగా పని చేస్తున్నాడని, విధులు ముగించుకొని హైదరాబాద్ నుంచి జనగామకు వస్తూ రైలు దిగుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందినట్లు తెలిసింది. దుర్గేష్ రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామ నివాసి అని, జనగామ పట్టణంలోని గణేష్‌స్ట్రీట్‌లో కొన్నేళ్లపాటుగా నివసిస్తున్నట్లు తెలిసింది.

# యూరియా కొరత సృష్టిస్తున్న షాపుల యజమానులు...

### -- చల్లూరు లో యూరియా కోసం బారులు తీరిన రైతులు

*వీణవంక, ప్రభాత వార్త:*

రైతు శ్రేయస్సు కోసం దేశానికే రైతన్న వెన్నెముకని ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వాలు ఆచరణలో మాత్రం రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని చెప్పడంలో సందేహం లేదు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొన్న ఎరువుల వ్యాపారులు అధిక లాభాల కి యూరియా ను కృత్రిమ కొరత సృష్టించడం ద్వారా ప్రస్తుత పంట అవసరానికి యూరియా కోసం శనివారం చల్లూరు లో రైతులు బారులు తీరిన పద్ధతి గత సమైక్యాంధ్ర పాలనను గుర్తు చేసే విధంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి విమర్శించారు. ఎరువుల దుకాణాల నిల్వలను తనిఖీ చేసి రైతులకు అందుబాటులో ఉంచాల్సిన వ్యవసాయ అధికారులు నెల నెల మామూళ్లు దండుకుని పట్టించుకోవడం లేదని, ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు యూరియాను అందుబాటులోకి తేవాలని రైతులు కొమురయ్య, రాజయ్య, చంద్రా రెడ్డి తో పాటు డిమాండ్ చేశారు.




# నరేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు శనివారం పట్టభద్రుల ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ




ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ గుడి శేఖర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సింగరి కేశవరెడ్డి, మహ్మద్ హుస్సేన్, దయ్యాల రాజశేఖర్, రఫీ, మండల నరేష్ తదితులు పాల్గొన్నారు.

**-- కోరెం గ్రామంలో...**

బోయినిపల్లి మండలం కోరెం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పట్టభద్రుల దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నెల రమణారెడ్డి, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కూస రవీందర్, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, ముదిగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, నాగుల వంశీ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైన్స్ కాన్ఫరెన్స్ ల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత

### -- కమిషనర్ సమ్మయ్య

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

సైన్స్ కాన్ఫరెన్స్ లు, సైన్స్ డే వేడుకల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో శనివారం లీడ్ కరికులంలో భాగంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్, సైన్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలచే ప్రాజెక్టులు చేపించడం చాలా గొప్ప విషయమని, తాము చదువుతున్న కాలంలో మూస పద్ధతిలో నేర్చుకున్నామని, కానీ ప్రస్తుతం విద్యార్థులందరూ సృజనాత్మకతతో నేర్చుకుంటున్నారని తెలిపారు. తదనంతరం లీడ్ స్టేట్ అకాడమీ డైరెక్టర్ దినేష్ రెడ్డి, స్లైడ్ ప్రజెంటేషన్ తో తల్లిదండ్రులకు వివరిస్తూ లీడ్ కరికులం అనేది దేశవ్యాప్తంగా అనుసరిస్తున్న కరికులమని, ప్రస్తుత తరం విద్యార్థులకు తగ్గట్టుగా దీనిని ఏర్పాటు చేశామని, మార్కులే ప్రామాణికంగా కాకుండా విద్యార్థులు లర్నింగ్ బై డూయింగ్ మెథడ్ లో నేర్చుకుంటారని అన్నారు. తదనంతరం పాఠశాల కరెస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులను ఇన్నోవేటివ్ గా తయారు చేయడానికి ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో ఈ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ని రెండుసార్లు నిర్వహిస్తామని, తమ పిల్లలకు సృజనాత్మకత అభివృద్ధి చెందడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలో తాము ఎప్పుడు ముందుంటామని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలు తయారు చేసిన చార్టులు, మోడల్స్ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తిరుపతి యాదవ్, ఫౌండర్ మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అకాడమిక్ కో ఆర్డినేటర్ సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రాణి రుద్రమరెడ్డిని పరామర్శించిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు

నర్సంపేట, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)

ఇటీవల మాతృవియోగం చెందిన రాణి రుద్రమరెడ్డి, రాణా ప్రతాప్‌రెడ్డిలను పట్టణంలోని వారి స్వగృహంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ జయశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం పరామర్శించి, మృతిపట్ల తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో



వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, పెసరు విజయ చందర్‌రెడ్డి, కాంటెస్టెడ్ అభ్యర్థి పుల్లారావు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్‌లు పాల్గొన్నారు.




## నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లు: చావ రవి

నర్సంపేట, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)



ఈ నెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి కోరారు. నర్సిరెడ్డి, గెలిస్తేనే ఓటరు గెలిచినట్లని ఇంకెవరు గెలిచిన వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని, అప్పుడు ఓటరు ఓడిపోతారని అన్నారు. నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగ నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని నర్సిరెడ్డి బోరవతోనే బెట్ వివాదం పరిష్కారమైందని, వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు, వచ్చాయని అన్నారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు తాటికాయల కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుజన్‌ప్రసాద్, గండు కరుణాకర్, కే.రమేష్, ఎస్‌కే రావుఫ్, రాజిరెడ్డి, రాంబాబు, శ్రీకాంత్మహేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిడ్డ సుందర్‌రాజు గెలుపు ఖాయం

**-ముమ్మర ప్రచారం చేస్తున్న మెపా రాష్ట్ర కమిటీ సభ్యులు**

నర్సంపేట, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)



వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్‌యాదవ్ గెలుపు ఖాయం అయినట్లు మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రచారంలో ధీమా వ్యక్తం చేశారు. శనివారం నాడు మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, ముదిరాజ్ బీసీ నేత దేగల శ్రీనివాస ముదిరాజ్ తో పాటు మెపా కమిటీ సభ్యులు నర్సంపేటలోని డఫోడిల్స్, పాత ఫౌండర్‌లతో పాటు పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి బహుజన నేత, తెలంగాణ ఉద్యమ నేత సుందర్‌రాజ్‌యాదవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేసినట్లు మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్ తెలిపారు. అనంతరం దేగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బహుజనులతంతా ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని బీసీ బిడ్డ సుందర్‌రాజ్‌యాదవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసన మండలికి పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలబోయిన కుమారస్వామియాదవ్, చరక నారాయణ, పవన్, పొన్నం రాజు, పెండ్యాల కృష్ణ, వీరేశంలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)

మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన బొమ్మన ఐలయ్య అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపిపి కట్ల కోమల భద్రయ్య రైతు విమోచన సంస్థ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు, నర్సంపేట బీఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్‌లను బొమ్మన సాంబయ్య, బొమ్మ పూడిలను పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎంపిటిసి మోర్తాల రాజు, నాయకులు నాగేశ్వర్‌రావు, పాషం పోశాలు, నల్లబెల్లి శోభన్, కుడుతాల రాజీరు, కందికొండ రవీందర్, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ముక్కంటి చిట్‌ఫండ్స్ ఆర్థిక సహాయం

నర్సంపేట, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)



ఇటీవల గుండెపోటుతో మరణించి కనీసం ఇల్లులేని నిరుపేద కుటుంబానికి చెందిన నర్సంపేట మండలం గురిజాల మృతుడు దాసరి కొమ్మాలు కుటుంబానికి ముక్కంటి చిట్‌ఫండ్స్ యాజమాన్యం రూ.5వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి తమ దాతృత్వాన్ని చాటింది. ఇట్టి ఆర్థిక సహాయాన్ని నర్సంపేట ముక్కంటి చిట్స్ యాజమాన్యం చైర్మన్ మొగులోజు ప్రశాంత్, మేనేజింగ్ డైరెక్టర్(ఎండి) కత్తి ప్రశాంత్‌గౌడ్ త్వరలో ఆర్టీసి బస్టాండ్ పక్కన 'ముక్కంటి అమ్మమ్మ రుచులు' అనే పేరుతో నర్సంపేట నియోజకవర్గంలోని మొట్టమొదటిసారిగా వినూత్నంగా హోటల్ ప్రారంభిస్తున్న దృష్ట్యా తమ వంతు సహాయంగా హోటల్ మందు గొలనకొండ వేణు ద్వారా కొమ్మాలు కుటుంబానికి నగదు సొమ్మును సహాయంగా అందించారు. గత కొన్ని రోజుల నుండి దాసరి కొమ్మాలు మరణించినప్పటి నుండి గ్రామానికి చెందిన మర్ద రవీందర్‌గౌడ్, గొలనకొండ వేణు, సామాజిక మాధ్యమాల ద్వారా ఆర్థిక సహాయం జమ చేస్తున్నారు. ఏడు రోజుల వ్యవధిలో గ్రామానికి చెందిన 65 మంది 42900 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించి గొప్ప మనసును చాటుకున్నారు. మరికొంత మంది గ్రామస్తులు ముందుకు రావాలని రవీందర్, వేణు కోరారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)



చెన్నారావు పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దాతలు పరీక్ష సామాగ్రి అందించారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామానికి చెందిన శిల్పా జగదీశ్(ములుక సాంబయ్య) పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా ములుక సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలలో అత్యధిక మార్కులు సంపాదించాలని తెలిపారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు తమవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.పావమ్మ, ఉపాధ్యాయులు రవి, ఉమాదేవి, రజిని, అనుపమ, శ్రీనివాస్‌రెడ్డి, కౌశిర్, మంజుల, ఆఫీస్ సిబ్బంది, రాజశేఖర్, సునిల్, పద్మ, ఫౌండేషన్ సభ్యులు సిద్ద కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేని షాపులను సీజ్ చేస్తున్న మున్సిపల్ అధికారులు

నర్సంపేట, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)



పట్టణంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న షాపులను మున్సిపల్ అధికారులు సీజ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ట్రేడ్ లైసెన్స్ లేని ఓ షాపు సీజ్ చేయగా ట్రేడ్ లైసెన్స్‌గా వ్యవహరిస్తున్న హాలీవుడ్ షూస్ షాపును సీజ్ చేశారు. ఈ సందర్భంగా సానిటరి ఇన్‌స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ పట్టణంలో పలు రకాల షాపులు నిర్వహించే వారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, ట్రేడ్ లైసెన్స్, కాలపరిమితం ముగిసిన వారు లైసెన్స్‌ను రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. అనాధికారికంగా షాపులను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.

## నూతన దంపతులకు ఎమ్మెల్యే దొంతి ఆశీర్వాదం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)



మండలంలోని జల్లి గ్రామంలో నూతన దంపతులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బోడ తిరుపతి- పద్మ దంపతుల కుమారుడి వివాహ వేడుకలు జరిగాయి. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే నూతన దంపతులను ఆశీర్వదించారు. వారితో పాటు ఇందులో మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాలు, నాయకులు రామచంద్రునాయక్, జరుపుల ప్రవీణ్, బిట్ల శ్రీనివాస్, యాకయ్య, పాషా, వీరస్వామి, బోడ కిషన్, జరుపుల బిక్షం, రవికుమార్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## జయముఖిలో ముగిసిన ఫుల్-స్టాక్ డెవలప్మెంట్ వర్క్‌షాప్

చెన్నారావుపేట, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)

స్థానిక జయముఖి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో 12 రోజులుగా జరిగిన ఫుల్-స్టాక్ డెవలప్మెంట్ వర్క్‌షాప్ శనివారం విజయవంతంగా ముగిసిందని కళాశాల ప్రొఫెసర్ వి.జానకి తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో మొత్తం 180మంది విద్యార్థులు పాల్గొని వెబ్ డెవలప్మెంట్, ఫ్రంట్-ఎండ్, బ్యాక్-ఎండ్ టెక్నాలజీలపై విస్తృత అవగాహన నిపుణుల ఆధ్వర్యంలో క్లుప్తంగా నేర్చుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులైన (ఈవై నెక్స్ట్ జెన్ ఎంప్లాయబిలిటీ ప్రోగ్రాం అండ్ ఎడునెట్ సంస్థ) పాల్గొన్నారు. వాటి సహకారంతో, ఉద్యోగ, అవకాశాలు కల్పించే



దిశగా యువతకు అనేక అవకాశాలు సృష్టించబడుతాయని, ఈ వర్క్‌షాప్ నిర్వహించినందుకు తాము గర్వపడుతున్నామని, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని వర్క్‌షాపులను నిర్వహించాలని, ఈవై నెక్స్ట్ జెన్ ఎంప్లాయబిలిటీ ప్రోగ్రాం అండ్ ఎడునెట్ సంస్థ ఇన్‌స్పెక్టర్లు అజయ్‌రెడ్డి, శివ వెలుతుర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో జయముఖి కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్‌రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.పి. శ్రీనివాసరావు, సియస్ ఈహెడ్ జోసెమేరి, డాటాసైన్స్ హెడ్ డా.గౌతమి, సియస్. ఎమ్.వరుణ్, ఈసి ఈహెడ్ డా.సంధ్యారాణి, డా.జవహార్, ప్రొఫెసర్ రామకృష్ణరెడ్డి, పున్నం చందర్, టీపీవో శ్రీరామ్, కళ్యాణ్, సంధ్య, సంతోష్, కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోడు రైతులపై దాడులను ఖండిస్తున్నాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజకుమార్




*భూపాలపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని స్థానిక రావి నారాయణ రెడ్డి భవన్ లో సిపిఐ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి సొత్తు ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ భూపాలపల్లి మండలం లోని ఆజంనగర్ గ్రామంలో ఫారెస్ట్ అధికారులు పోడు రైతులపై చేసిన దాడులను ఖండిస్తున్నట్లు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్న భూములపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యంగా రైతులు,మహిళలను చూడకుండా దాడి చేయడం చాలా బాధాకరమని అన్నారు.150 మంది ఫారెస్ట్ బృందం పోడు సాగు చేసుకున్న రైతులను విచక్షణారహితంగా కొట్టి, అక్రమంగా వారిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. ఆ రైతుల వద్ద సుమారు 5 లక్షల రూపాయల లంచం తీసుకున్నట్లు తెలిపినప్పటికీ అధికారులు ఇప్పటివరకు విచారణ చేపట్టకపోవడంలో ఆంతర్యం ఏముందో అర్థం కావటం లేదని అన్నారు. భూపాలపల్లి డిఎఫ్ఓ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని, తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పోడు భూము రైతులకు అండగా భారత కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు మాతంగి రామచందర్, నేరెళ్ల జోసెఫ్, పీక రవికాంత్, పొన్నగంటి రాజేష్, చంద్రయ్య,తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరుగుతున్న పట్టించుకోరేంటీ.!?

### జాతీయ రహదారిని ఆనుకొనే లారీల పార్కింగ్

### గతంలో ఆగి ఉన్న లారీని ఢీకొనే యువకుడు మృతి

### తాజాగా తార్ వాహనం ఢీకొని దంపతులకు గాయాలు

*భూపాలపల్లి క్రైమ్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :*



జాతీయ రహదారిని ఆనుకొని లారీల పార్కింగ్ ప్రమాదాలకు నిలయంగా మారుతుంది. భూపాలపల్లి జాతీయ రహదారి వెంబడి రోజు అనునిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. ఈ క్రమంలో పట్టణంలోని ఫైవ్ ఇన్ క్లైన్ నుండి మంజూరునగర్ వరకు జాతీయ రహదారిని ఆనుకొని గత కొన్ని నెలలుగా లారీలను, టిప్పర్లను పార్కింగ్ చేస్తున్నారు. దీంతో గతంలో భూపాలపల్లి పట్టణంలోని కృష్ణ కాలనీకి చెందిన ఓ యువకుడు ఆగి ఉన్న లారీకి ఢీకొనడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆ రెండు మూడు రోజులు లారీలను నిలపకుండా ఉన్న యజమానులు మళ్లీ కొద్ది రోజుల వ్యవధిలోనే అదే పార్కింగ్ స్థలాలుగా లారీలను నిలుపుతున్నారు. మమ్ములను అడిగేవారెవరు అనే రీతిలో వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తుంది. ఆగి ఉన్న లారీని ఢీకొన్న తార్ వాహనం.. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి స్థానిక భారత్ పెట్రోలియం ఎదురుగా ఆగి ఉన్న లారీని తార్ వాహనం ఢీకొంది. ఈ ఘటన శనివారం సాయంత్రం జరగగా గణపురం మండలం రామప్ప కాలనీకి చెందిన శేషు కుమార్ తో పాటు అతని భార్య వారి కుమార్తె గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం ఆటోలో సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా భార్యకు తీవ్ర గాయాలైనట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. రోడ్డు పక్కనే లారీలు నిలపడం మూలంగానే ఈ ప్రమాదం చోటు చేస్తుందని ఇప్పటికైనా రవాణాశాఖ, పోలీస్ శాఖ అధికారులు స్పందించాలంటూ వాహనదారులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యేను అలిసిన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ

*చిట్యాల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ;*

చిట్యాల మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. బొకె ఇచ్చి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కటుకూరు మొగిలి, ప్రధాన కార్యదర్శి గజనాల మహేందర్, ఉపాధ్యక్షులు చింతల మహేందర్, సహాయ కార్యదర్శి సామల ధనుంజయ, కోశాధికారి బుర్ర చక్రపాణి, కార్యవర్గ సభ్యులు ఆకుల హరీష్, రామచందర్ (చందు), చింతకింది శ్రీనివాస్, కోడెల సదానందం, గుర్రపు శంకర్.



## జనక్ ప్రసాద్ ఆరోపణల్లో అబద్దాలు

### సీఎం పిఎఫ్ నిధుల కుంభకోణం పై సిబిఐ విచారణ

### దోషుల గుట్టురట్టు చేస్తాం



*కోల్ బెల్ట్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

సీఎం పిఎఫ్ నిధుల దుర్వినియోగం విషయంలో సిబిఐ నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులు ఎవరో గుర్తించాలని బి.ఎం.ఎస్ డిమాండ్ చేస్తుందని ఆ సంఘం ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మండా రమాకాంత్ వెల్లడించారు. భూపాలపల్లి ఏరియాలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కార్యాలయంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై సీఎం పి ఎఫ్ నిధుల దుర్వినియోగంపై బిఎంఎస్ పోరాటం చేస్తుందని, నిధుల నుంచి ..727 కోట్లు దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లో కుంభకోణంపై జాతీయ నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో బిఎంఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మండా రమాకాంత్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారని వెల్లడించారు. కోల్ సెక్రటరీ, సీఎం పీఎఫ్ కమిషనర్, ఎస్బీఐ ఫండ్ మేనేజ్మెంట్, సీబీఐకు నోటీసులు పంపించడంలో బి ఎం ఎస్ కీలక భూమిక పోషించిందని అన్నారు. ఈ కుంభకోణంలో రాబర్ట్ వాద్రా, ఇతరులు ఉన్నారా? లేదా ఇతర బినామీలు ఉన్నారా, విచారణ జరిపించి అసలు దోషులను బయటకు తీయాలని లక్ష్మారెడ్డి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. వ్యక్తిగత ఆరోపణలు చేయడం బి ఎం ఎస్ విధానం కాదని రమాకాంత్ పేర్కొన్నారు. సీఎం పిఎఫ్ బోర్డు 183వ సమావేశం హైదరాబాద్లో బొగ్గు కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ అధ్యక్షతన జరిగిందని వెల్లడించారు. ఈ సమావేశంలో బి ఎం ఎస్ పలు అంశాలను లేవనెత్తడం జరిగిందని వివరించారు. పి పి ఓ సవరణకు సంబంధించిన అన్ని కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, సీఎం పిఎఫ్ ని పూర్తిగా ఆన్లైన్ చేసే ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసి, బోర్డుకు తెలియజేయాలని, వితంతు పెన్షన్ కేసుల పరిష్కారాన్ని మరింత సులభతరం చేయడం ద్వారా, పెండింగ్లో ఉన్న అన్ని వితంతు పెన్షన్ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. 2024 2025 సంవత్సరానికి వడ్డీ రేటును 7.60 కంటే తక్కువకు తగ్గించాలనే యాజమాన్యం ప్రతిపాదనపై, సంస్థ వడ్డీ రేటును 7.60 వద్ద మార్చకుండా ఉంచాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. పెన్షన్ మొత్తంలో స్థిరత్వాన్ని నిర్ధారించడానికి, రాబోయే కమిటీ సమావేశంలో ప్రత్యేక ఆర్థిక నిపుణులను చేర్చడం సమావేశంలో నిర్ధారించబడిందని అన్నారు. పెన్షన్/సిఎఫ్ కేసుల పరిష్కారానికి కాలపరిమితిని నిర్ణయించడం ద్వారా, సిఎంపిఎఫ్ ఇన్స్టిట్యూట్ అనవసరంగా పెండింగ్లో ఉంచిన కేసులపై సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సంస్థ డిమాండ్ చేసిందని, సవరించిన పెన్షన్ కేసులను పే అగ్రిమెంట్ 11 ప్రకారం త్వరగా పరిష్కరించాలని, అన్ని బొగ్గు కంపెనీలలో సమన్వయ సమావేశాలు క్రమం తప్పకుండా జరుగుతాయి, వీటి గురించి బోర్డు సభ్యులకు ముందస్తు నోటీసు ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. బి ఎం ఎస్ నుండి సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి, ఆశిషమూర్తి పాల్గొన్నట్లు వివరించారు. బ్రాంచి ఉపాధ్యక్షులు సుజేందర్, బ్రాంచ్ కార్యదర్శి రాసకట్ల నర్సింగరావు, నాయకులు పాండ్రాల మల్లేష్, తాండ్ర మొగిలి, భాస్కర్, అన్నం శ్రీనివాస్, సాగర్ , సదానందం పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## వాణి విద్యానికేతన్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

*రేగొండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :*




మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ పాఠశాలలో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వు రజన్ కుమార్ ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. డీఈవోగా వైష్ణవి, ఎంఈఓ గా మణికంఠ, ప్రిన్సిపాల్ గా జయంత్, వైస్ ప్రిన్సిపల్ గా హర్షత్, సుమారు 60 మంది విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. అనంతరం పాఠశాలలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అత్యంత బోధన కనబరిచిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ హిమాబిందు హాజరై మాట్లాడారు. మంచి ఆరోగ్యానికి తీసుకోవాల్సిన ఆహారపు అలవాట్ల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రాజు, రవీందర్, తిరుపతి, దేవేందర్, శ్రీనివాస్, మధు, సుమన్, ఓంకార్, ఐలయ్య, మా లతా చైతన్య, శశాంక, ఉజ్వల, శిరోమణి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాధవ నాయక్ వాస్తవాలు మాట్లాడాలి

*కోల్ బెల్ట్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

బి ఎం ఎస్ నాయకులు మాధవ నాయక్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఐ ఎన్ టి యు సి భూపాలపల్లి స్ట్రక్చర్ కమిటీ మెంబర్లు షేక్ హుస్సేన్ బొడ్డు అశోక్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలో శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫిబ్రవరి 12న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో బిఎంఎస్ నాయకులు సీఎం పిఎఫ్ నిధుల దుర్వినియోగంలో సోనియా గాంధీ అల్లుడు పాత ఉందని వేలాది కోట్ల రూపాయలు దుర్వినియోగానికి రాబర్ట్ వదేరా కారణం అని ఆరోపించడం జరిగిందన్నారు. ఈ విషయంలో సిబిఐ విచారణ బిజెపి ప్రభుత్వం ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. సమగ్ర విచారణ జరిగితే దోషులు ఎవరో బయటపడతారని అన్నారు. ఇప్పటికే రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బిజెపి హయాంలో అక్రమాలు జరిగితే కాంగ్రెస్ నాయకులపై ఆరోపణ చేయడం అర్థరహితమని అన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

*చిట్యాల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :*

మండలంలోని చల్లగరిగా గ్రామానికి చెందిన దూదిపాల రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యముతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు లు పరామర్శించి ఓదార్చారు. వారి వెంట మండల ప్రధాన కార్యదర్శి ఏ రుకొండ రాజేందర్ గౌడ్, నాయకులు దామెర రాజు, కుమార్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

# సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంపు

బయ్యారం,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

మండలంలోని గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, కొత్తపేట సబ్‌సెంటర్ పరిధిలోని నామలపాడు సమ్మక్కసారక్క టెంపుల్ ఆవరణలో సంపూర్ణ సురక్ష కేంద్రం వారు మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా హెచ్ఐవి, ఎయిడ్స్, టిబి ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ సుమారుగా 284మంది వరకు ఓపి చూశామని, జనరల్ చెకప్‌తో పాటు బిపి, షుగర్, చెవి, ముక్కు,గొంతు, స్త్రీ వైద్య నిపుణులచే స్త్రీలను పరీక్షలు చేయడం జరిగిందన్నారు. రెండు




వారాలకు మించి దగ్గు ఉన్నవారందరికి క్షయవ్యాది పరీక్షకై తెమడ శాంపిల్స్ తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా శ్రీసత్య లైన్స్ హాస్పిటల్ సహాయ సహకారంతో ఉచిత కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, స్త్రీ వైద్య నిపుణులు కీర్తి, డాక్టర్‌లు సతీష్, ఉస్మాన్, సాగర్, వరుణ్, శివ, పృధ్వి, హెల్త్ ఎడ్యుకేటర్‌లు కెవి రాజు, పురుషోత్తం, సబ్‌యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, దిశా క్లస్టర్ సారయ్య, నీలిమశ్వేత, అశోక్, రమేష్, నూతన్, ప్రసాద్, కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.

## సాంబశివరావు 78వ జయంతి వేడుకలు

మహబూబాబాద్,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:



ఎస్టి,బిసి,మైనార్టీ, మహిళా పేద వర్గాల సామాజిక ఉద్యమకారుడు సాంబశివరావు 78వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు సామాజిక వేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ తెలిపారు. శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట బిసిలు సగం బిసిలకు సగం వాటా అనే శీర్షికతో రచించిన బిసిల సిద్ధాంత గ్రంథం బిసి మ్యానిఫెస్టో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెరమరుగైన ఇంతటి గొప్ప పుస్తకాన్ని మానుకోట సీనియర్ న్యాయవాదులు కొండబత్తుల యాదగిరి టీం, మహాత్మ జ్యోతిరావుపూలే అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. బిసిలకు సగం వాటా రాజ్యాంగబద్ధంగా దక్కినప్పుడే వారి ఆత్మ శాంతిస్తుందని తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ, పట్టబద్రుల, టీచర్ ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేస్తున్న బిసి నాయకులకే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంతన్ రామరాజు, వేముల వెంకన్న, కన్నా అశోక్‌బాబు, సోమారపు వీరస్వామి, గుంజె హన్మంతు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, సాయికిరణ్, శాంతన్, చిన్నా, సీతారాంనాయక్ పాల్గొన్నారు.

## మూడు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

బయ్యారం,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:



బయ్యారం స్పోర్ట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం-వరంగల్-నల్గొండ మూడు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను శనివారం సీనియర్ క్రీడాకారులు ప్రారంభించారు. ఈ పోటీల్లో మొదటి మ్యాచ్ కాలనీ నాచారం వర్సెస్ ఆటేరు ఇస్రా తండా మద్య జరుగగా కాలనీ నాచారాం జట్టు విజయం సాదించింది. బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ సారథ్యంలో కబడ్డీ క్రీడలు మొదటి సారిగా మ్యాట్‌పై నిర్వహించడం వల్ల క్రీడాకారులకు జిల్లా, రాష్ట్రస్థాయిలో ఆడే అనుభవం వస్తుందని నిర్వహకులు తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, కబడ్డీ సంఘాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కురవి ఆలయానికి వెండి కుంభహారతి అందజేత

కురవి,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి ఆలయానికి ఖమ్మం వాస్తవ్యులు వేదం నరేష్‌కుమార్‌శర్మ శనివారం 300గ్రాముల వెండి కుంభహారతిని అందజేశారు. ఆలయ చైర్మన్, ఈవో, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## బావిలో పడి వివాహిత మృతి

బయ్యారం,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని రుద్రమాదేవి కాలనీకి చెందిన బత్తుల ఉష(32)బావిలో పడి మృతిచెందింది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మృతురాలి బత్తుల అప్పయ్య బార్య భర్తల విషయంలో కుటుంబ విషయంలో శుక్రవారం మాట మాట అనుకొని భర్త ఇంటి నుండి బయటకు వెళ్లిన అనంతరం బార్య ఇంట్లో కనిపించకపోవడంతో అన్ని ప్రాంతాల్లో వెతికినా ఆచూకి దొరుకకపోవడంతో ఇంటి ప్రక్కనే ఉన్న బావిలో చూడగా అందులో మృతిచెంది ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతురాలి అన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. మృతురాలికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు.

## బుదరావుపేట గ్రామంలో వ్యక్తి అదృశ్యం

ఖానాపురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మండలంలోని బుదరావుపేట గ్రామంలో ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలిస్టేషన్‌లో ఇచ్చిన దరఖాస్తు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఖానాపురం మండలం బురావుపేట గ్రామానికి చెందిన గిరగాని శ్రీను(57) అనే వ్యక్తి పుట్టుకతో మూగ, చెవిటి అనునతడు తన భార్య రాణితో శుక్రవారం సాయంత్రం 7.30 నిమిషాలకు మూత్రవిసర్జనకు బయటకు వెళ్తానని సైగలతో చెప్పి ఎంతసేపటికి ఇంటికి రాలేదన్నారు. దీంతో చుట్టు పక్కల వారిని అడిగి వెతికాన ఆచూకి కనిపంచలేదని దీంతో పోలీసులకు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. మృతుడి ఇంటి నుండి వెళ్లే సమయంలో నలుపురంగు 3/4 నిక్కరు, బ్లాక్ షర్ట్‌పై తెలుపు రంగు గీతలు గల షర్ట్ ధరించి ఎత్తు 5.1, రంగు తెలుపు రంగు కలదని కావున ఎవరికైనా ఇట్టి వ్యక్తి యొక్క సమాచారం తెలిసినచో 8712685234, 8712585025లకు సమాచారం అందించాలని ఎస్ఐ తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్‌రాజ్‌యాదవ్‌ను గెలిపించాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్‌రాజ్ యాదవ్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం నర్సం పేట నియోజకవర్గ ఇంచార్జి ద్యాగల శ్రీనివాస్ అన్నారు. నర్సం పేట నియోజకవర్గం దుగ్గొండి మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీసీ, మెపా సంఘాల ఆధ్వర్యంలో దుగ్గొండి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు హైస్కూల్లలో పనిచేసే ఉపాధ్యాయులను కలిసి ఉమ్మడి వరంగల్ ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి(ఎమ్మెల్సీ) ఎన్నికల్లో బీసీ సంఘాలు ఉపాధ్యాయులు, ఉద్యమకారులు సామాజిక సంఘాలు బలపర్చిన అభ్యర్థి సుందర్‌రాజ్‌యాదవ్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు 19వ నెంబర్‌పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, ముదిరాజ్ మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు బండి విజయ, ముంజ లక్ష్మి, చల్లా నారాయణ, ఎల్లబోయిన కుమారస్వామియాదవ్, గుడికందుల వీరేశంలతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో నాయిబ్రహ్మణుడి మృతి

కురవి,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:



మండలకేంద్రానికి చెందిన నాయి బ్రహ్మణుడు ఉల్లెందుల వీరేందర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కురవి ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట రవి, నర్సయ్య తదితరులు ఉన్నారు.

## రసాయనిక ఎరువులు అధిక మోతాదులో ఉపయోగించరాదు

### -మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:



రైతులు తమ వ్యవసాయ పంట పొలాల్లో రసాయనిక ఎరువులను అధిక మోతాదులో ఉపయోగించరాదని మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి రైతులకు సూచించారు. శనివారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాల్లో ఎరువుల యూరియా నిల్వలు ఎంత ఉన్నాయి మరల ఎంత అవసరం ఉంటాయో అని అంచనా వేసి వివరాలు సేకరించి పై అధికారులకు తెలిపారు. మండలంలో యాసంగిలో 10200ఎకరాల్లో వరి, 1120ఎకరాల్లో మొక్కజోన్న సాగు చేస్తున్నారని ఈ పంటలకు ఎరువులు సరిపడా ఉన్నాయన్నారు. రైతులకు ఈపాస్ మిషన్ ద్వారా ఆధార్ కార్డుతో ఎం.ఆర్.పి ధరలకే ఎరువులను విక్రయించాలని వాటికి బిల్లులు ఇవ్వాలని ఏరువుల డీలర్లను ఆదేశించారు. అదేవిధంగా రైతులు అధిక మోతాదులో యూరియా వెయడం వలన భూసారం దెబ్బతిని దిగుబడులు తగ్గుతున్నాయని తెలిపారు. ఈ మేరకు ఆగ్రోస్ రైతుసేవా కేంద్రం, కళ్యాణ్ ఫర్టిలైజర్స్, బాలాజి అగ్రిమాల్, అన్నదాత ఫర్టిలైజర్, వినాయక ఫర్టిలైజర్‌లను తనిఖీ చేశారు.

## తునికాకు కట్టకు ధరను పెంచాలి

మహబూబాబాద్ టౌన్,ప్రభాతవార్త:

50ఆకుల తునికాకు కట్టకు రూ.6 ధరను నిర్ణయించాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సనప పొమ్మయ్య డిమాండ్ చేశారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని దొరన్న నగర్‌లో సంబందిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025సీజన్‌కు గాను తునికాకు సేకరణకు కాంట్రాక్టర్‌లను ఆహ్వానించి టెండర్లు వేసి వెంటనే ఫ్రూనింగ్ పనులు చేపట్టాలన్నారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బోనస్‌ను ఆకు సేకరణకు ముందే చెల్లించాలని డిమాండ్ చేశారు. వారికి చెల్లించాల్సిన బోనస్‌లో అవకతవకలు జరిగాయని అనేక ఆరోపణలు వెలుగులోకి వచ్చాయన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తునికాకు సేకరణ సందర్భంలో సంబవించే ప్రమాదాలకు తగిన నష్టపరిహారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్, ఉపేందర్, సెర్పొద్దిన్, రాంసింగ్, వెంకటేశ్వర్లు, కోటక్క, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వంటశాల,మూత్ర శాలల నిర్మాణానికి సహకారం

నర్సింహుల పేట,ప్రభాతవార్త



ఎంత ఎత్తుకు ఎదిగినా..ఎంత ధనం ఉన్నా..దానం చేసే దాన గుణం ఉండాలి..నాకు నేనే.. పక్కోని బాధ మనకెందుకు అనుకునే ఈరోజుల్లో... పుట్టి పెరిగిన ఊరుకు ఏదైనా సాయం చేయాలనే సంకల్పంతో... మండల కేంద్రానికి చెందిన నాయిని లక్ష్మారెడ్డి సౌజన్యంతో కీర్తి శేషులు జమ్ముల శ్రీనివాస్ రెడ్డి మనవడు చామల సృజన,రాం రెడ్డి కుమారులు చామల వీరేశ్ రెడ్డి ఔదార్యం చూపారు.శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి వరాలు ప్రకటించారు.శనివారం స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు నందనా ఆచార్యులు,రాంబాబు ఆచార్యులు వారిని కండువాలతో సన్మానించి ఆశీర్వదించారు.అనంతరం వారు మాట్లాడుతూ సొంత గ్రామానికి ఏదైనా చేయాలనే ఉద్దేశంతో స్వామి వారికి నైవేద్యం రోజూ పైకి తీసుకువెళ్లడం కష్టంగా ఉందని అర్చకులు తెలపడంతో పైననే ఒక వంటశాల మరియు దేవాలయ ఆవరణలో భక్తులకు మూత్రశాలలు,స్నానపు గదుల నిర్మాణానికి సహకారం చేస్తున్నట్లు ప్రకటించారు.అలాగే మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు కూడా విద్యార్థులకు అవసరమయ్యే ప్రొజెక్టర్లు,స్టేజి షెడ్డు నిర్మాణానికి సహకరిస్తున్నట్లు తెలిపారు.ప్రతి పాదనలు సిద్ధం చేసి పంపండని ప్రధానోపాధ్యాయులు కొండెడ్డి శ్రీనివాస్ రెడ్డిని కోరారు.ఈ కార్యక్రమంలో జమ్ముల నారాయణ రెడ్డి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మనస్థాపం చెందిన వ్యక్తి మృతి

దుగ్గొండి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



కుటుంబ సమస్యలతో తీవ్ర కలత చెందిన ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని స్వామిరావుపల్లె గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. మృతుని సోదరుడు కూచన కుమారస్వామి పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం స్వామిరావుపల్లె గ్రామానికి చెందిన కూచన రవి(45) అనే వ్యక్తి కూలిపనులు చేస్తూ జీవనం కొనసాగించేవాడని నాలుగు రోజుల క్రితం తన కుమారుడు కూచన సాయికుమార్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడని, గతంలో తన కూతురు విద్యుత్ షాక్ తగిలి మృతిచెందిందని, తన భార్య సైతం పక్షవాతంతో మంచాన పడి లేవలేని దీన స్థితిలో ఉండగా తీవ్ర కలత చెందిన రవి బాత్‌రూమ్‌లో పురుగుల మందు తాగాడని ఎంతసేపటికి బయటికి రాకపోవడంతో గమనించిన బందువులు ఎంజీఎంకు తరలించినట్లు చికిత్స పొందుతూ రవి మృతిచెందినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఏ దిక్కుతోచని వ్యక్తికి చావే శరణ్యమైందని పలువురు కంటతడి పెట్టుకున్నారు. ప్రభుత్వం స్పందించి మృతుడి భార్యకు మెరుగైన వైద్యంతో పాటు ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## గ్యాస్ లీకేజితో ఇల్లు దగ్ధం

చిన్నగూడూరు,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:



మండలంలోని పగిడిపల్లి గ్రామ శివారు బావోజితండాలో గ్యాస్ లీకై ఇల్లు దగ్ధమైంది. వివరాల్లోకి వెళితే బావోజితండాకు చెందిన గుగులోతు నరేష్ అదే తండాలో అద్దెకు ఉంటున్నాడు. శనివారం ఉదయం బంధువులతో కలసి జాతరకు వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో గ్యాస్ లీకై ఇంట్లో నుండి పొగలు రావడంతో చుట్టుప్రక్కల వారు నీళ్లతో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే ఇంట్లో ఉన్న వస్తువులు దగ్ధమైయ్యాయి. సుమారు 2.50లక్షల వరకు నష్టం వాటిల్లిందని నరేష్ తెలిపాడు. ఇంట్లోని నిత్యవసర వస్తువులన్ని పూర్తిగా కాలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబం బోరున విలపించింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకున్నారు.

## తిమ్మరాయినిపహాడ్ అభివృద్ధిలో ఆదర్శం

### -గ్రామ వేడుకల్లో ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామం అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గ్రామం ఏర్పడి 101వ సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గ్రామంలో ఆవిర్భావ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు స్థానిక పునీత రాయప్పచర్చిలో గ్రామ పెద్దలు చర్చిఫాదర్లు క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ వ్యవసాయ రంగంపైన ఆధారపడిన గ్రామం నేడు ఆర్థికంగా ఎంతో భలపడిందన్నారు. మరోపక్క పాడిపరిశ్రమకు పేరుగాంచిందన్నారు. అలాగే దేశ విదేశాల్లో, ఎంతో మంది గ్రామ యువకులు మేధావులు మత భోదకులుగా స్థిరపడ్డారన్నారు. అలాగే విద్యా, వ్యాపార రంగాల్లో సైతం రాణిస్తున్నారన్నారు. దీనికి గ్రామస్తుల ఐక్యత పట్టుదలతో ముందుకు వెళుతున్నారన్నారు. గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. గ్రామానికి ఇప్పటికే డబుల్‌రోడ్డు నిర్మాణం మంజూరి చేయించామన్నారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి వైపు తీసుకెళుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక చర్చిఫాదర్ యాగారెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి

కాటారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శనివారం కాటారం మండలంలోని ప్రయివేట్ విద్యా సంస్థలైన ఆదర్శ, వివేకానంద, సువిద్య, కేంబ్రిడ్జి, విద్యానికేతన్ పాఠశాలల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల పరిధిలోని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డితో కలిసి జోరుగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టబద్రుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని పట్టబద్రులు అధిక మెజారితో గెలిపించుకోవాలని కోరారు. గత ప్రభుత్వ బిఆర్ఎస్ పాలనలో పట్టబద్రుల సమస్యలను ఏనాడు పట్టించుకోలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కార్యక ర్తలు నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశ వర్ధన్ రావు, తెప్పేల దేవేందర్ రెడ్డి, చీర్ల తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు చీమల సందీప్, యువకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## తొర్రూరు వార్త

## వార్తకు స్పందన దోమల నివారణ చర్యలు

### : ఎంపీవో పద్మ

నెల్లికుదురు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బస్టాండ్ ఏరియాలో దోమల బెడదా, పొంచి ఉన్నదున విష జ్వరాలు అనే వార్త కథనానికి స్పందించిన నెల్లికుదురు గ్రామ ప్రత్యేకాధికారి,స్థానిక ఎంపీవో పద్మ తక్షణ ఆదేశాల మేరకు నెల్లికుదురు పంచాయతీ కార్యదర్శి రాజేష్,జీపీ సిబ్బందితో హుటాహుటీనా చర్యలు చేపట్టారు.బస్టాండ్ ఏరియాలోని సైడ్ కాలువల్లో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగించి,బ్లీచింగ్ పౌడర్ చాల్లించారు. పరుసరాలను పరిశుభ్రం చేయించారు దోమల బేధధ నివారణకు తక్షణమే స్పందించి శనివారం నివారణ చర్యలు చేపట్టడానికి ప్రత్యేకధికారి తీసుకున్న చొరవపై ప్రజలు అభిందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది నల్లబెల్లి రవి,మయ్య రాము తదితరులు పాల్గొన్నారు.

## 25 లీ.సారాయి పట్టివేత

### ఎస్ఐ చిర్రా రమేష్ బాబు

నెల్లికుదురు,నప్రభాతవార్త



బైక్ పై ఇద్దరు వ్యక్తులు తరలిస్తున్న నాటు సార ను ఎస్ఐ చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు వెంబడించి పట్టుకున్న ఘటన నెల్లికుదురు మండలంలో చోటు చేసుకుంది.ఎస్సై రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం మండలంలోని వావిలాలలో పెట్రోలింగ్ చేసి ఆలేరు పెట్రోలింగ్ కోసం వెళ్తున్న క్రమంలో ఆలేరు క్రాస్ రోడ్ వద్ద ఇద్దరు వ్యక్తులు బైక్ పై వస్తూ మా పోలీసు వాహనాన్ని చూసి పారిపోతున్నారు. వెంటనే మేము వారిని వెంబడించి పట్టుకున్నాము. వారి వద్ద 25 లీటర్ల నాటు సారా లభించింది. దీని విలువ రూ. 10వేలు ఉంటుంది.బైకు తో పాటు సంబంధిత సారాయి తో పట్టుబడిన సంధ్య తండకు చెందిన బానోతు సంతోష్, ధర్మ తండకు చెందిన బానోతు నరేష్ ల ను పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నర్సింహుల పేట,ప్రభాతవార్త

నర్సింహు లపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఇది మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు డీఈఓగా నందకిషోర్, ప్రధానోపాధ్యాయురాలిగా శ్రీ వర్షిని, ఎంఈఓ రేఖ హర్షిత్ పాల్గొన్నారు. ఉపాధ్యాయులు శ్రీను, వేణుగోపాల్, శ్వేత, శ్రీనివాస్, జగన్, యాకన్న,యాకసాయి తదితరులు పాల్గొన్నారు.



## ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### ఆశ్రమపాఠశాలలు సందర్శించిన అడిషనల్ కలెక్టర్

*గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్‌బి) లెనిన్ వత్సల్ టొప్పో ఆదేశించారు. గూడూరులోని గిరిజన సంక్షేమ బాలుర, బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలను, మండలంలోని మట్టిమిట్ట



శివారులో నిర్వహిస్తున్న జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వంట గదులు, డైనింగ్‌హాల్స్, మినరల్‌వాటర్ ప్లాంట్లు, స్టోర్‌రూంలను ఆయన పరిశీలించారు. సంబంధిత రికార్డులను తనిఖీ చేసారు. విద్యార్థులకు వేడివేడిగా పోషకాలందించే నాణ్యమైన భోజనం అందించాలని, దీనికి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ కఠిన చర్యలు తప్పవన్నారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వారి విద్యా సామర్థ్యాలను స్వయంగా పరీక్షించారు. ఎస్‌ఎస్‌సిలో నూరు శాతం ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో గతంలో మంజూరై నిర్మాణదశలో ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లను అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. ఆయన వెంట ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ, పంచాయతి కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీఓ

*గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో మండలంలోని ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని మహబూబాబాద్ ఆర్డీఓ కృష్ణవేణి శనివారం సందర్శించి పరిశీలించారు.




వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ ఈనెల 27న నిర్వహించనున్న విషయం తెలిసిందే. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కాగా పోటీలో ఉన్న అభ్యర్థుల గెలుపు కొరకు ఆయా మద్దతుదారులు ప్రచారాన్ని కూడా జోరుగా నిర్వహిస్తున్నారు. కాగా మండలంలో మొత్తం 91 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా వారు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు స్థానిక బాలుర ఉన్నతపాఠశాల ప్రాంగణంలోని ఒక తరగతి గదిని పోలింగ్ కేంద్రంగా (పిఎస్‌నం-56) ఏర్పాటు చేసారు. కాగా ఆ పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీఓ సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. రెవెన్యూ అధికారులను ఆదేశించి గోడపై పోలింగ్‌స్టేషన్ వివరాలను స్పష్టంగా రాయించారు.

## సమన్వయంతో సక్రమంగా మంచినీటి సరఫరా

*గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

మిషన్ భగీరథ ద్వారా మండలంలో ఈ వేసవిలో మంచినీటి సరఫరాను సక్రమంగా నిర్వహించడంలో మిషన్ భగీరథ సిబ్బంది, గ్రామపంచాయతీల సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఎంపిడిఓ వీరస్వామి, గ్రిడ్ డిఇ శ్రావణ్‌కుమార్‌లు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని భగీరథ వాటర్‌మెన్‌లు, పంచాయతీల వాటర్‌మెన్‌లు,



పంచాయతి కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంచినీటి సరఫరా సమస్యలపై అధికారులు సమీక్షించారు. గ్రామాల వారీగా మిషన్ భగీరథ మంచినీటి సరఫరాను కొనసాగిస్తున్న తీరుపై, ఎదురవుతున్న సమస్యలపై సంబంధిత వాటర్‌మెన్‌లను, కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఈ వేసవిలో మంచినీటి సరఫరాకు సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా భగీరథ వాటర్‌మెన్‌లు, పంచాయతీల వాటర్‌మెన్‌లు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఓహెచ్‌ఎస్‌ఆర్‌లు ఎక్కేందుకు ఉపయోగించే మెట్లు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని కొందరు వాటర్‌మెన్‌లు అధికారుల దృష్టికి తెచ్చారు. ఆ సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని అధికారులు నోట్ చేసుకున్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంట్రా ఎఇ దినేష్, ఎంపిఓ సత్యనారాయణ, భగీరథ సూపర్‌వైజర్ లక్ష్మణ్, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## షెడ్యూలు గ్రామం కాదనడం సరికాదు

*గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

గూడూరు గిరిజన షెడ్యూలు గ్రామం కాదని ప్రచారం చేయడం సరైంది కాదని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ అన్నారు. గూడూరులోని కొమురంభీంనగర్‌లో శనివారం నిర్వహించిన తుడుందెబ్బ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ బద్దంగా గుర్తించబడిన షెడ్యూలు గ్రామాల జాబితాలో గూడూరు కూడా ఉందన్నారు. పూర్వ కాలం నుండి ఇక్కడ ఆదివాసీలు జీవిస్తున్నారని అన్నారు. కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాల కొరకు గిరిజనులు, గిరిజనేతరుల మధ్య గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఏజెన్సీ చట్టాలకు విరుద్దంగా వ్యవహరిస్తున్నారని, ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తాము కూడా న్యాయపోరాటానికి సిద్దంగా ఉన్నామన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ జిల్లా, మండల ప్రతినిధులు బొల్లి సారయ్య, వడగ మంగయ్య, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు దారం సాంబయ్య, కొట్టం వజ్జయ్య, ఈసం మల్లిఖార్జున్ పాల్గొన్నారు.



## మహిళలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

*గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తున్నదని మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ అన్నారు. గూడూరులో శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాధ పాల్గొని మాట్లాడారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీ ప్రకారం సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఆరు గ్యారంటీ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని, అందులో ప్రధానంగా మహాలక్ష్మి, గృహజ్యోతి, వంట గ్యాసు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను మహిళల కొరకే ప్రభుత్వం అమలు చేస్తున్న విషయం తెలిసిందేనన్నారు. మహిళా సంక్షేమం కొరకు కట్టుబడి ఉన్న ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేసే దిశగా కృషి చేస్తున్నదన్నారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తనకు రెండవ సారి కూడా అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపిన రాధ గ్రామస్థాయి నుండి కూడా మహిళా విభాగాల ఏర్పాటు జరుగుతుందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ విజయకేతనం ఎగురవేసేందుకు పార్టీ మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. పార్టీలో తన మనుగడకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రాధను ఘనంగా సన్మానించారు. మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్, బ్లాక్ వైస్‌ప్రెసిడెంట్ పెసరి శివ, కన్నబోయిన వెంకన్న, మాజీ ఎంపిటిసి అయిలబోయిన సమ్మక్క, హెచ్చు శివకృష్ణ, మండల మల్లేష్, పద్మ, లాలు, చాంద్‌పాషా, చంటి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్, బయ్యారం మండలాల నుండి కూడా తరలివచ్చిన మహిళా కాంగ్రెస్ నాయకులు రాధను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.






## తునికాకు టెండర్లు ఆహ్వానించాలి 50 ఆకుల కట్టకు రూ. 6 చెల్లించాలి

*కొత్తగూడ, ఫిబ్రవరి 22, ప్రభాత వార్త*

రాష్ట్ర ప్రభుత్వం తునికాకు సేకరణకు వెంటనే టెండర్లను ఆహ్వానించాలని, ప్రూనింగ్ పనులు చేపట్టాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు సిద్దబోయిన జీవన్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో పొలదుగు కృష్ణ కార్యాలయం వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 ఆకుల కట్టకు రూ.6 గా ధర నిర్ణయించాలన్నారు. కొన్ని ఏళ్లుగా పెండింగ్



లో ఉన్న బోనస్ ను ఆకు సేకరణకు ముందే ఆదివాసి పేద ప్రజలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. బోనస్ డబ్బుల చెల్లింపులో వెలుగు చూసిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తునికాకు రేటును పెంచడం ద్వారా ఆకు సేకరణ టార్గెటును పూర్తి చేయడంతో పాటు కూలీలకు, ప్రభుత్వానికి, కాంట్రాక్టర్లకు ఆదాయం అందుతుందన్నారు. తునికాకు సేకరణ కూలీలు ప్రమాదాలకు గురిఅయితే నష్టపరిహారం చెల్లించాలని, ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని అన్నారు. రాష్ట్రంలో 6 లక్షల మంది పేద ప్రజలు తునికాకు సేకరణ పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ప్రధానంగా వ్యవసాయం తర్వాత రెండవ ఆదాయం తునికాకు సేకరణే.రాష్ట్రంలో 196 యూనిట్లు ఉన్నాయి. ఆకు కొరతగా ఏర్పడుతున్న నేటి పరిస్థితులలో తునికాకు కోతకు సంబంధించిన అన్ని పనులకు స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని శ్రమకు తగ్గట్టుగా ప్రభుత్వమే రేట్లు పెంచి అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు దొంతోజు ఉపేందర్, జిట్టబోయిన రామచంద్రు, గోగ్గల రాంబాబు, గుండె శ్రీను,భూక్య శంకర్, వల్లభ సాంబరాజు, మద్యల రమేష్ ,లెంకల రమేష్ పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్లు సందర్శించిన ఎన్పీడీసీఎల్ డైరెక్టర్

*కొత్తగూడ, ఫిబ్రవరి 22, ప్రభాత వార్త ;*

గ్రామాలకు విద్యుత్ సరఫరా సకాలంలో అందించాలని వరంగల్ ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్ ) మధుసూదన్ సూచించారు. శనివారం కొత్తగూడ, గంగారం మండలాల సబ్ స్టేషన్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడ, గంగారం సబ్ స్టేషన్ల పరిధిలో ఓల్టేజ్ హెచ్చుతగ్గుల గురించి తెలుసుకొని ఈ సమస్యను వెంటనే పరిష్కరించి రైతులకు సక్రమంగా విద్యుత్ సరఫరా అందించాలని కొత్తగూడ ఏఈ, గూడూరు ఏడీఈలను ఆదేశించారు. లో వోల్టేజ్ ప్రాబ్లమ్స్ అధిగమించడానికి మండలంలో ఏర్పాటు చేస్తున్న 600 కె వి ఏ ఆర్ లైన్ కెపాసిటర్స్ పనులను సందర్శించి పోలారం 600 కె వి ఏ ఆర్ లైన్ కెపాసిటర్లను ఆయన ప్రారంభించారు. రైతులందరూ విద్యుత్ మోటార్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు బిగించుకోవాలని, ఆటో స్టార్టర్లు తొలగించాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. విద్యుత్ సరఫరా అందించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని , ఎటువంటి అంతరాయాలు ఉండవని స్పష్టం చేశారు. ఆయన వెంట డిఈ పెద్దిరాజు, ఏ డీ ఈ కవిత, ఏఈ జె నరేష్ ఎస్ఈ పి విజయ్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## దుక్కిటెద్దుపై పులి పంజా..!?

### ఆందోళనలో అటవీ గ్రామాల రైతులు..

కాటారం(కాళేశ్వరం), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్, కాటారం మండలాల్లో పులి సంచారం కలకలం సృష్టిస్తోంది. గత పన్నెండు రోజులుగా కాటారం, మహాదేవపూర్ మండలాల పరిధిలోని అటవీ ప్రాంతంలో పులి సంచారం అటు అటవీ శాఖ అధికారులను, ఇటు స్థానిక ప్రజలను కలవరానికి గురి చేస్తుంది. కాటారం మండలంలోని నస్తూర్ పల్లి అటవీ ప్రాంతంలో మొదటగా కనిపించిన పులి ఆ తర్వాత వీరాపూర్ నుండీ కన్నెపెల్లి అక్కడి నుండి అన్నారం, పల్గుల అటవీ ప్రాంతాల్లో సంచరిస్తు తన ఉనికిని చాటుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మహదేవపూర్ మండలంలోని పల్గుల గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఓ దుక్కిటెద్దుపై పులి దాడి చేసినట్లుగా ఫోటోలు వైరల్ అవుతున్నాయి. పల్గుల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కి చెందిన దుక్కిటెద్దు గత వారం రోజుల నుండీ అదృశ్యమవ్వగా అడవిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో అటవీ ప్రాంతంలో ఆ దుక్కిటెద్దు మృత్యువాత పడడం, పులి దాడిలోనే మరణించినట్లుగా ఆనవాళ్లు ఉండడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా కానీ అటవీ శాఖ అధికారులు ధ్రువీకరిస్తే తప్ప ఇందుకు సంబందించిన పూర్తి సమాచారం తేటతేల్లం కానుంది.

## మరుగుదొడ్ల నిర్మాణాలపట్ల జాప్యం తగదు

### - నిధులు దుర్వినియోగమైతే చర్యలు తప్పవు

### -అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మంజూరైన ప్రతి మరుగుదొడ్డిని నిబంధనల మేరకు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లాలో స్టేషన్‌ఘన్పూర్ మండలం నమిలిగొండ గ్రామంలో క్షేత్రస్థాయిలో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. జనగామ జిల్లాలో మంజూరైన ప్రతి మరుగుదొడ్డిని లబ్ధిదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈనెల 28వ తేదీలోపు నిబంధనకులోబడి రెండుగుంతలు, వైజంక్షన్ ఛాంబర్, డోరుతో సహా పూర్తిస్థాయిలో నిర్మించుకొని వాడుతున్నట్లు లబ్ధిదారుని ఫోటోతోపాటు బ్యాంకుఖాతా, ఆధార్‌కార్డు, ఉపాధి హామీజాబ్ కార్డు వివరాల జిరాక్స్ ప్రతులని సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శికి అందజేసి అంతర్జాలంలో అట్టి వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే 12,000 ప్రోత్సాహకాన్ని పొందాలని, ఒకవేళ ఈనెల 28లోపు నిర్మాణం పూర్తి చేసుకోలేని పక్షంలో 12వేల రూపాయల ప్రోత్సాహకాన్ని కోల్పోతారన్నారు. సకాలంలో స్పందించకపోతే లబ్ధిదారులకోసం ప్రభుత్వం కేటాయించిన నిధులువృధా అవుతాయని, భవిష్యత్తులో మరుగుదొడ్లు నిర్మించుకోలేని లబ్ధిదారులకు మళ్ళీ నిధులు మంజూరుకావని స్పష్టం చేశారు. మరుగుదొడ్డి నిర్మించుకున్న లబ్ధిదారులను కలిసి మాట్లాడారు. మరుగుదొడ్ల వినియోగం కుటుంబ ఆత్మగౌరవాన్ని కాపాడుతుందని ఇది ప్రతి ఇంటికి అవసరం అన్నారు. ఎంపిడిఓలు, గ్రామప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులని ఆదేశిస్తూ ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్ మరుగుదొడ్ల బిల్లులను ఈనెల 28 లోపు నిబంధన మేరకు పూర్తి చేయించి, వివరాలని నమోదు చేయించి, పేమెంట్ కొరకు జిల్లా కేంద్రానికి పంపించాలని ఆదేశించారు. ఈ ప్రత్యేక కార్యక్రమం స్వచ్ఛభారత మిషన్ జిల్లా కోఆర్డినేటర్ కరుణాకర్, అదనపు డీ.ఆర్.డీ.ఓ చంద్రశేఖర్, ఎంపిడివో విజయశ్రీ, ఎంపిఓ నర్సింహారావు, ఎపిఓ ప్రేమయ్య, పంచాయతీ కార్యదర్శులు యేసు మణి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి.. మహాజాతరకు విస్తృత ఏర్పాట్లు

- ఈనెల 25నుంచి మార్చివరకు జాతర
- భక్తులకు అందుబాటులో సౌకర్యాలు
- సమస్యల పరిష్కారంకు కంట్రోల్‌రూం ఏర్పాటు

పాలకుర్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :





మహాశివరాత్రి పురస్కరించుకొని పాలకుర్తిలో నిర్వహించే శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి కళ్యాణమహోత్సవం సందర్భంగా నిర్వహించనున్న మహాజాతర ఏర్పాట్లను అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, డిసిపి రాజమహేంద్రనాయక్, వర్ధన్నపేట ఏసిపి నరసయ్య ఆర్డీవో వెంకన్నలతో కలిసి శనివారం పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపుకలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్‌దీపాలతో దేదీప్యమానంగా అలంకరించాలన్నారు. అంగరంగ వైభవపేతంగా జరగనున్న కళ్యాణం తిలకించేందుకు వచ్చే భక్తులకు ఏర్పాట్లు విస్తృతం చేయాలని సంబంధిత శాఖల వారీగా అధికారులకు ఆదేశాలిచ్చారు. విద్యుత్ సరఫరా నిరంతరంగా జరగాలని, వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీరు కొరత రాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈమహాజాతరకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అభిషేకం, పూజాసామాగ్రి వివరాలు ఫ్లెక్సీలపై ముద్రించి ప్రదర్శింప చేయాలని ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్‌ను ఆదేశించారు. భక్తులకు ఎక్కడా నీటి కొరత రాకుండా మిషన్ భగీరథ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలలో మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యాలు, వైద్య శిబిరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అదేవిధంగా పట్టణ రద్దీ పురస్కరించుకొని వాహనాలను కట్టడి చేయాలని, గుట్టపైకి అనుమతి లేదన్నారు. కళ్యాణమండపంలో స్వామివారి కళ్యాణమహోత్సవం భక్తులు తిలకించేలా ఘనంగా ఏర్పాట్లు చేపడతామన్నారు. ఆరు ఎల్ఇడి స్క్రీన్‌లను కూడా ఏర్పాటు చేయిస్తామన్నారు. సిబ్బందికి గుర్తింపు కార్డులు అందించి విధి నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పర్యవేక్షిస్తామన్నారు. జాతరకు వచ్చిన భక్తులు జాగరణ చేయనున్నందున దోమలను పారద్రోలేందుకు ఫాగింగ్ చేపడతామన్నారు. ఎడ్లబండ్లపై భక్తులు తరలి రానున్నందున పశువులకు వైద్యం మందులు అందుబాటులో ఉంచాలని సంబంధిత పశు సంవర్ధక శాఖ అధికారికి సూచించారు. ఎలక్షన్ కోడ్‌ను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ప్రచారాల ఫ్లెక్సీలను అనుమతించబోమన్నారు. అనంతరం అధికారులు జాతర ఏర్పాట్లను స్వయంగా పరిశీలిస్తూ అధికారులకు పలుసలహాలు సూచనలు ఇచ్చారు. శానిటేషన్ పనులు విస్తృతంగా చేపట్టాలని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి అన్నారు. తదనంతరం వేద పండితులు ఆలయ అతిథి మర్యాదలతో స్వాగతం పలికారు. అధికారులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం వేదపండితులు మంత్రోచ్ఛారణతో ఆశీర్వచనం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రాములు, దేవస్థాన కార్య నిర్వహణ అధికారి మోహన్, రోడ్లు భవనాలు డివిజనల్ అధికారి అశోక్, విద్యుత్ శాఖ ఏడి శ్రీనివాస్, మిషన్ భగీరథ డి ఈ సంధ్య, ఏ ఈ ప్రశాంతి, సీఐ మహేందర్ రెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి రాధాకిషన్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి బలపరిచిన అభ్యర్థి పులిసరోత్తంరెడ్డిని మొదటి ప్రాధాన్యతతో గెలిపించాలి

### -బిజెపి జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

నర్సంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తంరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని బిజెపి జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు, మహబూబాబాద్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే.అరుణ అన్నారు. శనివారం నర్సంపేట లక్నెపల్లిలోని బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం 42 రోజుల పాటు సాగిన సకల జనుల సమ్మెలో కీలక పాత్రపోషించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు నేడు ఈ దుస్తితి ఎందుకు వచ్చిందో ఆలోచించాల్సిన అవసరం ఉంది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగులకు ఉపాధ్యాయులకు చివరకు కష్టాలు, కన్నీళ్లు, బాదలే మిగిలాయి. స్వరాష్ట్రంలో ఇంకా జీతభత్యాలు, మెడికల్, మెడికల్ బిల్లులు, జీపీఎఫ్, గ్రాట్యుటీ బిల్స్ కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి దాపురించింది. చేతగాని కాంగ్రెస్ పాలనలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ, డీఏ, జీపీఎఫ్, మెడికల్, గ్రాట్యుటీ సమస్యలు ఇంకా తీరలేదు. రిటైర్డ్ ఉద్యోగులకు అందాల్సిన బినిఫిట్లకు కూడా దిక్కులేని దుస్థితి దాపురించిందన్నారు. అసమర్థ కాంగ్రెస్ పాలనకు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చేసింది. జీవో 317 మీద, పీఆర్సీ కోసం డీఏలతో సహా బకాయిల విడుదల కోసం ప్రభుత్వ మీద పోరాటం చేసింది ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసం వారి డిమాండ్లు నెరవేరడం కోసం లాఠిదెబ్బలు తిన్నది, జైళ్లకు వెళ్లింది బిజెపి కార్యకర్తలు అని గుర్తించుకోవాలి. కష్టాల్లో తోడుగా నిలిచిన బిజెపి తరుపున బరిలో నిలిచిన శ్రీపులి సరోత్తంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పెసరు విజయచందర్‌రెడ్డి, కుసుమ సతీష్, నర్సంపేట కంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, కాలేజ్ చైర్మన్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు రవీందర్‌శర్మ, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా కన్వీనర్ బైరి మురళీకృష్ణ, నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ గుడిపూడి రాధకృష్ణ, కట్ల రామచందర్‌రెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన అధనపు కలెక్టర్

మహబూబాబాద్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటిలోని డంపింగ్ యార్డు, అభివృద్ధి పనులను శనివారం జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ స్వయంగా పరిశీలించారు. మున్సిపాలిటిలో ఎంత చెత్త సేకరణ జరుగుతుంది, ఎన్ని ట్రాక్టర్లు, ఆటోలు ఉన్నాయని, రోజుకు ఎన్ని మెట్రిక్ టన్నుల చెత్తను డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో సేకరించిన చెత్తను యార్డులో వేరు చేసే విధానాన్ని పరిబుశలించారు. అదేవిధంగా కూరగాయాల మార్కెట్, ఇతర ప్రాంతాల్లో చెత్తసేకరణ, పారిశుద్ధ్య పనులను తనికీ చేసి కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కర్ణాకర్, తోట రాజేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి తదితరులు ఉన్నారు.

